



భాషల పునర్వైభవానికి కృషి

- తెలుగు, సంస్కృత భాషల అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్
- విజయవాడలో ఘనంగా సంపాదక, రచయితలు, భాషాభిమానుల ఆత్మీయ సమ్మేళనం

6

మిరాయ్ తెలుగు చిత్ర పరిశ్రమకు ఊపిరి పోసింది

- మంత్రి కందుల దుర్గేష్

6

బెజవాడ బ్రాండ్ మోగించేద్దాం

నగర ప్రాశస్త్యాన్ని చాటేలా విజయవాడ ఉత్సవ్

ఉత్సవ్ సన్నాహక కమిటీ సమావేశంలో వక్తలు ● ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించిన సత్యకుమార్

విజయవాడ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): బెజవాడ.. సాహిత్య నిధి. కళాకారులకు కేంద్రం. చారిత్రక ఘట్టాలకు పుట్టినిల్లు. రాజుల కాలం నుంచి స్వాతంత్ర్య సంగ్రామం వరకు విజయవాడ నగర ప్రాశస్త్యాన్ని చాటేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహించాలని ప్రజాప్రతినిధులు తీర్మానించారు. నగరంలో 22వ తేదీ నుంచి ప్రారంభమయ్యే విజయవాడ ఉత్సవ్ సన్నాహక కమిటీ సమావేశం విజయవాడలోని ప్రైవేటు హోటల్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడె ప్రసాద్, వర్ల కుమార్‌రాజా, యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు మిగతా 6లో..



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో ఎంపీ కేశినేని చిన్ని, టీడీపీ నేత వర్ల రామయ్య, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

దసరా అంటే బెజవాడ అనేలా : మంత్రి సత్యకుమార్

దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా దసరా అంటే బెజవాడే అనుకునేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిస్తాం. విజయవాడకు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. బెజవాడ నీళ్లలో సాహిత్యం, ఆధ్మాతికత ఉన్నాయి. ఈ రెండు లక్షణాలు ఉన్న నగరంలో నిర్వహించే ఉత్సవ్‌ను సమష్టిగా విజయవంతం చేయాలి. అటు శరన్నవరాత్రులు, ఇటు విజయవాడ ఉత్సవాలను ప్రపంచ నలుదిక్కులకు తెలియజేయాలి. అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకోవడానికి ఈ ఉత్సవాలు పునాది వేయాలి. వైభవాన్ని ప్రపంచానికి విస్తరించేలా నిర్వహించాలి. మైసూర్ తరహాలో ఫెస్ట్ నిర్వహిస్తాం. విజయవాడ నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయి.

రెండు కంపాక్టర్‌లు అవసరం

సీఎం చంద్రబాబు దృష్టికి తెచ్చిన కలెక్టర్ బాలాజీ

- జిల్లా నుంచి చెత్తను జిందాల్ ఫ్యాక్టరీకి తరలించేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చిన సీఎం



కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

మచిలీపట్నం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పంచాయతీల నుంచి వచ్చే చెత్తను గుంటూరు జిల్లాలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించేందుకు అనుమతులతో పాటు రెండు కంపాక్టర్‌లు కావాలని కలెక్టర్ బాలాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. రాజధాని అమరావతిలోని సచివాలయం ఐదవ బ్లాక్‌లో మంగళవారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ బాలాజీ జిల్లాకు సంబంధించిన మిగతా 6లో..

విద్యుత్ దీపాల వెలుగులో వన్‌టౌన్ పోలీసు స్టేషన్



పోలీసుల ఆడపడుచుగా ఆదిపరాశక్తి

- వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక పూజలు
- తెప్పోత్సవం తర్వాత పల్లకీలో అమ్మవారిని ఊరేగించనున్న పోలీసులు

6

వాణిజ్య అవసరాలకు వినియోగించొద్దు

● గొడుగుపేట వేంకటేశ్వరస్వామి భూముల విషయంలో హైకోర్టు ఆదేశం

8

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

- తెప్పోత్సవం తర్వాత పల్లకీలో ఊరేగింపు సేవ
- వన్‌టౌన్ స్టేషన్‌లో ప్రత్యేక పూజలు
- బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డిలో శమీపూజ
- ఉత్సవమూర్తులను కొండపైకి తీసుకు వెళ్లేది వీరే..



ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో ఉన్న దుర్గమ్మ ఆలయం

ఇంటి ఆడపడుచుగా ఆదిపరాశక్తి

నగరంలోని పోలీసు స్టేషన్లలో కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

(ఇంద్రకీలాద్రి-ఆంధ్రజ్యోతి)
ఇంద్రకీలాద్రిపై కనకదుర్గాదేవి రూపంలో ఆదిపరాశక్తి నగర పోలీసులకు ఇంటి ఆడపడుచుగా అలరారుతోంది. బెజవాడలో దసరా మహోత్సవాల సమయంలో అన్ని స్టేషన్లలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఉత్స వాల ముగింపురోజు తెప్పోత్సవం తరువాత పోలీసులే స్వయంగా పల్లకీలో అమ్మవారిని తీసుకువెళ్లి బ్రాహ్మణవీధిలోని జమ్మిదొడ్డిలో శమీపూజ నిర్వహిస్తారు. అక్కడి నుంచి ఊరేగింపుగా వన్‌టౌన్ స్టేషన్‌లో పూజలు నిర్వహించి తెల్లవారేసరికి అమ్మవారి ఉత్సవ మూర్తులను కొండపైకి చేర్చుతారు. ఇంద్రకీలాద్రి నుంచి తెప్పో త్సవం వరకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలను నిర్వ హిస్తారు.

వాస్తవ పురాణగాధను పరిశీలిస్తే.. విజయవాడలో పనిచేసిన ఒక పోలీసు అధికారి దుర్గమ్మ ఉత్సవాలను నిరాకరించటంతో ఆక స్మికంగా ఆయన ఉద్యోగాన్ని తొలగిస్తున్నట్టు పైఅధికారుల నుంచి ఉత్తర్వులు వచ్చాయి. అయితే ఆ అధికారి దుర్గమ్మ మహిమవల్లే అలా జరిగిందని తెలుసుకున్నాడు. వెంటనే తాను చేసిన పొరపా టును సరిదిద్దుకుంటున్నానని దుర్గమ్మను క్షమాపణలు కోరాడు. ఇకపై దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని.. తోబుట్టు వుగా ఆదరించి సారె సంబరాలను సమర్పిస్తామని చెప్పడంతో తిరిగి విధుల్లో చేరాలని పైఅధికారుల నుంచి వర్తమానం రావటం విశేషం. నాటినుంచి పోలీసులు దుర్గమ్మను ఆడపడుచుగా భావించి దసరాకు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతోంది. అలాగే దుర్గమ్మ విజయానికి చిహ్నం. దుష్టశక్తులను సంహరించి ప్రజలకు రక్షణగా నిలుస్తుంది. అదే క్రమంలో పోలీసులు ప్రజలకు ఎల్లవేళలా రక్షణగా ఉంటారు. దసరా మహర్నవమినాడు ఆయు ధాలను అమ్మవారి ముందు ఉంచి శాంతిభద్రతల పరిరక్షణలో తమకు తోడుగా ఉండాలని కోరుకుంటారు. ఏ పండుగకు లేని విధంగా దసరా మహోత్సవాలలో అన్ని స్టేషన్‌లను విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారి విగ్రహాలను, చిత్రపటాలను ఉంచి స్టేషన్‌లో వేడుకలు జరుపుతారు. దసరా తొలి రోజున నగర పోలీసులే దుర్గమ్మకు తొలి పట్టువస్త్రాలను సమర్పించటం కూడా ఆనవాయితీగా వస్తున్నది. సంవత్సరాలుగా ఈ ఆచారం కొనసాగు తోంది. విజయవాడ నగర కమిషనర్, వన్‌టౌన్ సీఐ స్టేషన్ ప్రాంగ ణంలోని రావిచెట్టువద్ద పూజలు నిర్వహించి అక్కడ నుంచి ఊరే గింపుగా కొండపైకి వెళ్లి దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.


విద్యుత్ దీప అలంకరణలో వన్‌టౌన్ పోలీసు స్టేషన్


గత ఏడాది దసరా ఉత్సవాలలో దుర్గమ్మకు పట్టు వస్త్రాలు తీసుకువెళుతున్న సీపీ రాజశేఖర బాబు (ఫైల్)



సదస్సులో మాట్లాడుతున్న రేణుక ప్రసాద్

ఇఎస్ఐసీతో ఉద్యోగులకు రక్షణ

» ఇన్సూరెన్స్ కమిషనర్ రేణుక ప్రసాద్

గాంధీనగర్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : యజమాని, ఉద్యోగికి ఇఎస్ఐసీలో మాత్రమే రక్షణ కలుగుతుందని ఇన్సూరెన్స్ కమిషనర్ టి.రేణుక ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఇఎస్ఐ పథకాలపై అవగాహన సదస్సు చాంబర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇఎస్ఐ వైద్య సేవలను వివరించారు. ప్రాంతీయ సంచాలకుడు మల్ల రామారావు ఇఎస్ఐ అవశ్యకత, అమలు విధానం, యజమానులు, చిరుద్యోగులకు కలిగే ప్రయోజనా లను వివరించారు. రూ. 21 వేల లోపు జీతం ఉన్న సిబ్బందిని ఇఎస్ ఐసీలో నమోదు చేయించాలన్నారు. పదిమంది మించిన కార్మికులు, ఉద్యోగులు ఉన్న సంస్థలు ఇఎస్ఐసీలో తప్పక చేరాలన్నారు. దీనిలో సభ్యులుగా చేరిన తొలిరోజు నుంచే వైద్య సహాయం అందుతుంద న్నారు. ఎటువంటి ప్రమాదం జరిగినా, అనారోగ్యానికి గురైనా అన్ని ప్రయోజనాలు సభ్యుడితో పాటు అతిడిపై ఆధారపడిన కుటుంబస భ్యులకు అందుతాయన్నారు. చాంబర్ అధ్యక్షుడు గడ్డం బాల వెంకట రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి వక్క లగడ్డ శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు వీవీకే నరసింహారావు, జాయింట్ సెక్ర టరీ ఈమని దామోదర్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ రామకృష్ణ

బుడమేరు పనులు ప్రారంభించండి

» సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ధర్నాచౌక్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రతీసారి బుడ మేరు ముంపుతో లక్షలాదిమంది ప్రజలు నష్టపోతున్నా ఇంకెప్పుడు 'ఆపరేషన్ బుడమేరు చంద్రబాబూ' అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రా మకృష్ణ నిలదీశారు. యుద్ధప్రాతిపదికన బుడమేరు ఆధునీకరణ పనులు చేపట్టి ఏడాదిలోగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాజ ధాని 'అమరావతి' మోజులో పడి విజయవాడకు నష్టం కలిగిస్తే సహించబోమని, 'ఆపరేషన్ బుడమేరు' పూర్తి చేసేంతవరకు పోరాడ తామన్నారు. ముంపు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ధర్నాచౌక్‌లో మంగళవారం ధర్నా జరిగింది. గతేడాది బుడ మేరు ముంపు సందర్భంగా 'ఆపరేషన్ బుడమేరు' చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల ప్రాజెక్టులు పడకేశాయని విమర్శించారు. జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ కేంద్ర సమితి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు గుజ్జు ఈశ్వరయ్య, కృష్ణా, ఏలూరు జిల్లాల కార్యదర్శులు నార్ల వెంకటేశ్వరరావు, కృష్ణ చైతన్య, నగర కార్య దర్శి జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

యూటర్న్ మూసివేత!

» జాతీయ రహదారిపై బారికేడ్లు ఏర్పాటు

జగ్గయ్యపేట రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై అంతర్రాష్ట్ర సరిహద్దు గరికపాడు వద్ద ప్రమాద కరంగా ఉన్న యూటర్న్‌ను హైవే అధికారులు, చిల్లకల్లు పోలీసులు సంయుక్తంగా మంగళవారం మూసివేశారు. ఇటీవల 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన 'రాంగ్ టర్న్' కథనానికి అధికారులు స్పందించారు. తెలంగాణ లోని సూర్యాపేట జిల్లా రామాపురం క్రాస్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తవటంతో యూటర్న్‌ను మూశారు. గతేడాది పాలేటికి వచ్చిన వర దల కారణంగా బ్రిడ్జి కోతకు గురవటంతో రెండవ బ్రిడ్జిపై నుంచి వాహనాలు రాకపోకలు సాగించాయి. ఎదురెదురుగా వస్తున్న వాహ నాలతో ప్రమాదాలు జరుగుతుండటంతో డివైడర్ తొలగించి మరలా వాహనాలు రహదారిపైకి వచ్చేలా నిర్మాణం చేపట్టారు. అనంతరం బ్రిడ్జి పనులు పూర్తయినా యూటర్న్‌ను మూయకపోవటంతో ప్రమా దాలు జరుగుతున్నాయని 'ఆంధ్రజ్యోతి కథనాన్ని ప్రచురించటంతో అధికారులు స్పందించి యూటర్న్‌ను తాత్కాలికంగా మూసివేశారు.

ముక్త్యాల వద్ద వరద ఉధృతి



జగ్గయ్యపేట రూరల్ : కృష్ణానదికి ఎగువ నుంచి వరద వస్తుండటంతో ముక్త్యాల వద్ద ఉధృతి పెరిగింది. మధ్యాహ్నం రెండు గంటలకు పులిచింతల నుంచి 17వేల క్యూసె క్కుల నీటిని విడుదల చేశారు. రాత్రి ఏడు గంటలకు రెండు లక్షల క్యూసెక్కులకు చేరుకో వటంతో నదీ పరివాహక గ్రామాలైన వేదాద్రి, రావిరాల, ముక్త్యాల గ్రామాల్లో అధికారులు హైఅలెర్ట్ ప్రకటించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులతో పాటు తెలంగాణాలో కురుస్తున్న వర్షాలకు ఉప నదుల ద్వారా కృష్ణానదికి వరద నీరు చేరుతోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

భాషల పునర్వైభవానికి కృషి

» తెలుగు, సంస్కృత భాషల అకాడమి చైర్మన్ ఆర్డీ విల్సన్


ఆర్.డి.విల్సన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్, తదితరులు

వన్‌టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తెలుగు, సంస్కృత భాషల పరిరక్షణకు అకాడమీ ద్వారా కృషి చేస్తానని తెలుగు, సంస్కృత భాషల అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ అన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో సంపాదక, రచయితలు భాషాభిమానుల ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమాన్ని మంగళవారం విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. సామాజికరంగంలోనే కాకుండా సాహిత్యంలో తనదైన ముద్రను వేసి, వెనుకబ డిన బలహీన పేద బడుగువర్గాల హక్కుల సాధనకై అనేక ఉద్యమాలు చేపట్టడమే కాకుండా, తన రచనలతో వార్తా పత్రికల ద్వారా తనదైన శైలిలో సమాజంలో అనేక అంశాలపై గళమెత్తిన సంఘ సంస్కర్త ఆర్డీ విల్సన్ (శర త్ చంద్ర) అని సంపాదకులు కొనియాడారు. అనంతరం విల్సన్ (శరత్ చంద్ర) మాట్లాడుతూ, తెలుగు భాష, సాహిత్యంపై తనకున్న మక్కువతో వైద్యరంగాన్ని ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నా, తాను మాత్రం సాహిత్యం వైపే అడుగేసి సమాజాభివృద్ధికి దోహదపడే అనేక నవలలు, కథలు, నాటకాలు రచించానని తెలి పారు. అంతే కాకుండా సమాజంపై ఉన్న బాధ్యతతో సమకాలిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించా లనే ఉద్దేశ్యంతో పత్రికా విలేకరిగా కూడా పనిచేశానని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలుగు భాష ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోనున్నదని, తెలుగు భాషా పరి రక్షణకు తెలుగు, సంస్కృత భాషల అకాడమీ ద్వారా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలుగు భాష యొక్క సౌందర్యం మాట్లాడంలో, సాహిత్యం చదవడంలో ఇమిడి ఉందన్నారు. కులానికి, మతానికి భాషను ఆపా దించవద్దని కోరారు. నడుస్తున్న చరిత్రకు సాహిత్యం ఒక సాక్షి అని, అలాంటి సాహిత్యాన్ని కనుమరుగవ్వ కుండా పరిరక్షించుకోవాలని సూచించారు. తెలుగు, సంస్కృత అకాడమీలో పనిచేసే ఉద్యోగస్తుల సమస్య లను పరిష్కరిస్తూ, విద్యార్థులకు ఈ అకాడమీ ద్వారా మరిన్ని సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పచె ప్పిన కూటమి ప్రభుత్వానికి విల్సన్ ధన్యవాదాలు తెలి యచేశారు. కలెక్టర్ల సమావేశం కారణంగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రావాలని ఉన్నా రాలేకపోతు న్నానని, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన ఆర్.డి.విల్సన్‌ను రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమం, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్‌లో అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రమేష్ నాయుడు, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, ఏపీ లైబ్రరీ అసోసియేషన్ చైర్మన్ కోటేశ్వర రావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఇతర అసోసియేషన్ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు. తెలుగు భాష ప్రాముఖ్యతను చాటి చెప్పే జానపద గేయాలు, తెలుగు సాహిత్య పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు.

ఉన్నత విద్యామండలిలో ఇద్దరు వైస్ చైర్మన్ల నియామకం

అమరావతి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యామండలిలో రెండు వైస్ చైర్మన్ పోస్టులను భర్తీ చేస్తూ ఉన్నత విద్యాశాఖ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేసింది. వైస్ చైర్మన్-1గా శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కరరావును, వైస్ చైర్ పర్సన్-2గా నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ రత్నశీల మణిని నియమించింది. వీరి పదవీ కాలం మూడేళ్లు. గత ప్రభుత్వం నియమించిన ఇద్దరు వైస్ చైర్మన్లలో ఒకరి పదవీకాలం ఇటీవల ముగియగా, మరొకరు రాజీనామా చేశారు. ఆయా స్థానాలను కూటమి ప్రభుత్వం ఇప్పుడు భర్తీ చేసింది.

పశుసంవర్ధక శాఖలో 15 మంది జేడీలకు పోస్టింగ్‌లు

అమరావతి, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పశుసంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్ల నుంచి జాయింట్ డైరెక్టర్లుగా తాత్కాలిక పదోన్నతి పొందిన 15మందికి పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పి.ప్రేమ్‌చంద్- అనంతపురం జేడీ, జి.సుబ్బమ్మ- విజయవాడ ఎండీ కాప్, కె.శ్రీనివా సులు-విజయవాడ వీఎస్ఎస్‌హెచ్, ఎం.రత్నజ్యో తి-డైరెక్టరేట్, బి.చంద్రశేఖర్-చింతలదీవి ఎన్‌కేబీ సీ, కె.మురళీకృష్ణ-విజయనగరం జేడీ, కె.భూపాల్ రెడ్డి-డైరెక్టరేట్, డి.శంకరరావు-విశాఖపట్నం జేడీ, బి.ప్రసాదరావు-ఏలూరు జేడీ, ఎన్.వెంకటేశ్వరరా వు- ఒంగోలు జేడీ, టి.వి.సుధాకర్-డైరెక్టరేట్, డి.ఉ మామహేశ్వరి-చిత్తూరు జేడీ, వి.దుర్గాప్రసన్నబా బు-డైరెక్టరేట్, కె.వి.వి.సత్యనారాయణ-గుంటూరు జేడీ, పి.వెంకటరమణ-శ్రీకాకుళం జేడీగా నియ మితులయ్యారు.

స్పౌజ్ టీచర్లందరికీ బదిలీలు చేపట్టాలి : ఏపీటీఎఫ్

అమరావతి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్పౌజ్ కోటా కింద దరఖాస్తు చేసుకున్న టీచర్లందరికీ అంతర్ జిల్లాల బదిలీలు చేపట్టాలని ఏపీటీఎఫ్-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హృదయరాజు, ఎస్.చిరంజీవి పాఠశాల విద్యాశాఖను కోరారు. గత నెలలో ఇచ్చిన అంతర్ జిల్లాల బదిలీల మార్గదర్శకాలకు అనుగుణంగా స్పౌజ్ కోటాలో బదిలీకి అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అయితే ఆయా జిల్లాల్లో ఉండే ఖాళీలు, అవసరం, మిగులు ఆధారంగా కొన్ని దరఖాస్తులను ప్రభుత్వ అనుమతికి పంపకపోవడంతో ఆ టీచర్లు ఆవేదన చెందున్నారని పేర్కొన్నారు. దర ఖాస్తు చేసుకున్న అందరికీ కొత్త డీఎస్సీ నియామకాలకు ముందే బదిలీలు చేపట్టాలని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మిరాయ్ తెలుగు చిత్ర పరిశ్రమకు ఊపిరి పోసింది

» మంత్రి కందుల దుర్గేష్


విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి, ఉప సభాపతి, చిత్ర బృందం

వన్‌టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మిరాయ్ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిం చారని, కొంతకాలంగా సినిమాలు హిట్ కాని పరిస్థితుల్లో మిరాయ్ తెలుగు చిత్ర పరిశ్రమకు ఊపిరిపోసిందని పర్యాటక, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాత్రి భవానీ పురం పున్నమీఘాట్‌లో మిరాయ్ బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి దుర్గేష్, ఏపీ ఉపసభా పతి రఘురామకృష్ణంరాజు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని హాజరై చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హనుమాన్ చిత్రంతో గొప్ప విజయం సాధించిన తేజ సజ్జ మిరాయ్ చిత్రంతో మరో హిట్ సాధించటం సంతో షంగా ఉందన్నారు. మంచు మనోజ్ మిరాయ్ చిత్రంలో ప్రతినాయకుడిగా, నటి శ్రియాచర ణ్‌లు మంచి నటన కనబరిచారని కొనియా డారు. ప్రభాస్ నటిస్తున్న రాజాసాబ్ చిత్రం త్వరలోనే విడుదల చేయాలని కోరుకుంటు న్నట్టు తెలిపారు. రాష్ట్రంలో తెలుగు స్టూడి యోల నిర్మాణానికి, షూటింగ్‌లకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఉప సభాపతి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ, తేజ సజ్జ మిరాయ్ చిత్రంతో గొప్ప విజయం సాధించటం అభినందనీయమన్నారు. ఏడా దికి మూడు సినిమాలు చేయాలని హీరో తేజ సజ్జకు సూచించారు. ఫాంటసీ సినిమాను విజువల్ వండర్‌గా తెరకెక్కించిన దర్శకుడు కార్తీక్ ఘట్టమనేనిని ప్రశంసించారు. హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, మిరాయ్ సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడు మంచు మనోజ్ మాట్లా డుతూ, మిరాయ్ విజయవంతం కావటం కొత్త స్ఫూర్తినిచ్చిందన్నారు. హీరోయిన్ రితికా నాయక్, నటి శ్రియాచరణ్ మాట్లాడుతూ, మిరాయ్ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడం సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శ కుడు బాబి, నిర్మాత విశ్వ ప్రసాద్, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, సంగీత దర్శకుడు గౌరహరి, సింగర్ అర్జబ్ మాలిక్, కమేడియన్స్, తదిత రులు పాల్గొన్నారు. అనంతరం విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

రెండు కంపాక్టర్‌లు అవసరం

(5వ పేజీ తరువాయి)
పలు అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. స్వచ్ఛాంధ్ర మిషన్‌పై జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం మునిసిపల్ కార్పొరేషన్ నుంచి సేకరించిన చెత్తను రోజూ గుంటూరుకు తరలిస్తున్నామని తెలిపారు. అదే పద్ధతిలో జాతీయ రహదారుల పక్కనే ఉన్న పంచాయతీల నుంచి చెత్తను సేకరించి గుంటూరుకు తరలించేందుకు కనీసంగా రెండు కంపాక్టర్‌లను ఇవ్వా లని కోరారు. కంపాక్టర్ల కొనుగోలుకు నిధులు ఇస్తామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చి.. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఉన్న తాధికారులకు సూచించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.



జూపూడిలో బూడిద ఉద్యమానికి మద్దతుగా ర్యాలీలో పాల్గొన్న కూటమి నేతలు

న్యాయం జరిగే వరకు పోరాటం

» బూడిద ఉద్యమానికి కూటమి నేతల సంఘీభావం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జెన్కో యాజమాన్యం మొండి వైఖరి విడనాడి స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌కు ఉచితంగా బూడిదను లోడింగ్ చేయాలని టీడీపీ సీనియర్ నేత, మండల మాజీ అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ (రాజ) అన్నారు. డాక్టర్ ఎన్టీటీపీఎస్ టిప్పర్, లారీ ఓనర్స్ సొసైటీ నేతలు, సభ్యులు జూపూడి, కిలేశపురం గ్రామాల్లో మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. ప్రదర్శనకు రాజా, గరికపాటి శివలు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొ న్నారు. అనంతరం రాజా మాట్లాడుతూ, ఎన్టీటీపీఎస్ కాలుష్యాన్ని భరిస్తూ ఉచిత బూడిదపై ఆధారపడి స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్ జీవనం సాగిస్తుంటే ఇప్పుడు బూడి దను కాంట్రాక్టు సంస్థకు కట్టబెట్టి కొనుగోలు చేసుకోమనడం వారి జీవన విధా నాన్ని దెబ్బతీయడమే అన్నారు. ఇప్పటికైనా జెన్కో యాజమాన్యం పునరాలోచన చేసి స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌కు న్యాయం చేయాలని, లేకుంటే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కోయ వెంక ట్రావ్, కొండిశెట్టి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జోగీ.. నీ అవినీతిపై చర్చకు సిద్ధమా : జంపాల



ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : 'జోగీ.. నీది, నీ కుటుంబసభ్యుల అవినీతి అక్రమాలను ఆధారాలతో సహా ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద ఉన్న గాంధీ బొమ్మ సెంటర్లో బయటపెట్టేందుకు సిద్ధం.. నువ్వు కూడా సిద్ధంగా ఉంటే రా.. టైమ్ డేట్ చెప్పు!' అని వైసీపీ నేత, మాజీమంత్రి జోగి రమేష్‌కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య సవాల్ విసిరారు. మంగళవారం ఇబ్రహీంప ట్నంలోని కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, నువ్వు బూడిద గురించి మాట్లాతుంటే గురివింద గింజ సామెత గుర్తుకొస్తుంది. వైసీపీ హయాంలో ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఏకైక మంత్రిగా స్థానిక లారీలు, మిషన్స్, యార్డులు పెట్టిన వాళ్ల నుంచి ఎంతెంత డబ్బు తిన్నావో లెక్కలు పక్కాగా ఉన్నాయ్.. రాజకీయ ఉనికి కోసం స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌పై ప్రేమ ఒలకబోస్తు న్నావా.. అధికారంలో ఉండగా ఏనాడైనా వాళ్ల సమస్యలు పట్టించుకున్నావా. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌ను విమర్శించే అర్హత నీకు లేదు. టెండర్ వల్ల స్థానిక ట్రాన్స్‌పోర్టర్స్‌కు నష్టం జరగకుండా ఇప్పటికే ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంతలు సంబంధితశాఖా మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారికి న్యాయం జరిగేలా చూస్తారు. దీన్ని కూడా రాజకీయం చేసి చలికాగాలను కోవడం నీ అవివేకం.. అని జంపాల ధ్వజమెత్తారు.

బెజవాడ బ్రాండ్ మోగించేద్దాం

(5వ పేజీ తరువాయి)
సామినేని ఉదయభాను, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సత్యకు మార్ జన్మదిన వేడుకలను కూటమి నేతలు నిర్వహించారు. కేకు కట్ చేయించి, ఆయనకు శాలువా కప్పారు.

ఆధ్యాత్మికత, పర్యాటకానికి అనువైన ప్రదేశం

- మంత్రి కొలుసు పార్థసారధి

దేశంలో ఉన్న ప్రముఖ దేవాలయల్లో ఇంద్రకీలాద్రి ఒకటి. పర్యాటకంగాను విజయవాడకు మంచి స్థానం ఉంది. రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు చంద్ర బాబు పని చేస్తున్నారు. ప్రపంచ స్థాయి నగరాలతో అమరా వతిని అభివృద్ధి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. విజయ వాడ ఉత్సవాల్లో అందర్నీ భాగస్వామ్యం చేయాలి. పర్యాట కులు, భక్తులకు విజయవాడ అనువైన ప్రదేశం. చారిత్ర కంగా, పర్యాటకంగా కొండపల్లి అద్భుతమైన ప్రాంతం.

ఖండాంతరాలకు తెలిసేలా..

- ఎంపీ కేశినేని చిన్ని

కళలు, సాంస్కృతిక రంగానికి విజయవాడ రాజధాని. విజయవాడ ఉత్సవ్‌తో నగరానికి అపూర్వవైభవం తీసు కొస్తాం. వైసీపీ నేతలు కుళ్లు రాజకీయాలు చేస్తున్నారు. బెజ వాడ ఖ్యాతిని ఖండఖండాలకు తెలియజేసేలా విజయవాడ ఉత్సవ్‌ను నిర్వహిస్తాం. దీనివల్ల నగరంలో వ్యాపార వర్గాలు బాగుంటాయి. మనీ సర్క్యులేట్ అవుతుంది. ప్రతి ఏడాది ఉమ్మడి కృష్ణా జిల్లాలో రెండు ఉత్సవాలు జరగాలి. బంద రులో బీచ్ ఫెస్టివల్, విజయవాడలో విజయవాడ ఉత్సవ్ నిర్వహించాలి. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వినోదాన్ని, ఆధ్యాత్మకత పెంచేలా కార్యక్రమాలు చేపడుతాం.

డిజిటల్ మారథాన్ విజేతలకు రూ.లక్ష బహుమతి

విజయవాడ సిటీ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర యువ సంకల్ప్ 2కె25- డిజిటల్ మారథాన్ పోటీల్లో విజేతలకు రూ.లక్ష బహుమతి అందిస్తామని ఉమ్మడి కృష్ణాజిల్లా యువజన సంక్షేమశాఖ సీఈవో యు.శ్రీనివాస రావు ప్రకటించారు. పోటీల్లో పాల్గొనే యువత సోషల్ రెస్పాన్సిబిలిటీ, ఫిట్‌నెస్ అండ్ స్పోర్ట్స్, డిజిటల్ ఇన్నోవేషన్ అండ్ ఏఐ టెక్నాలజీ అంశాలపై షార్ట్ వీడి యోలు తయారు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ థీమ్‌లపై 120 సెకన్ల నిడివి ఉన్న షార్ట్ వీడియోను తయారు చేసి వారి సొంత ఇన్‌స్టా, ఫేస్ బుక్, యూట్యూబ్‌లలో అప్లోడ్ చేయాలని, దీనికి ఆంధ్రా యువసంకల్ప్2కె25, యూత్‌మినిస్టర్, యూత్‌ఐకాన్‌నారాలోకేష్, డిజిటల్‌మారథాన్, యూత్‌అఫైర్స్‌మి నిస్టర్‌గవర్నమెంట్‌ఆఫ్‌ఆంధ్రప్రదేశ్ యాష్ ట్యాగ్‌లు ఇవ్వాలని సూచించారు. ఈ లింక్‌ను ఆంధ్రాయువసంకల్ప్.కామ్ వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు. విజేత లకు ఒక్కో కేటగిరిలో మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండో బహుమతిగా రూ.75 వేలు, మూడో బహుమతిగా రూ.50 వేలు అందించడంతో పాటు ఆంధ్రా యువ బ్రాండ్ అంబాసిడర్-2025 గా పరిగణించి సత్కరిస్తామన్నారు. మరిన్ని వివరా లకు 9032115987, 9949522694ను సంప్రదించాలని సూచించారు.

పెండింగ్ జీతాలు చెల్లించండి

» డీఆర్‌డీఏ పీడీకి వినతి


డీఆర్‌డీఏ పీడీ నాంచారరావుకు వినతిపత్రం ఇస్తున్న వీవోఏ యూనియన్ ప్రతినిధులు

విజయవాడ సిటీ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వెలుగు యానిమేటర్లకు మూడు నెలల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లిం చాలని, మూడేళ్ల విధుల కాలపరి మితి సర్క్యులర్‌లను రద్దు చేయా లని వీవోఏ యూనియన్ జిల్లా ప్రతి నిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరక్టర్ ఎ.ఎస్.వి.నాంచారరావుకు మంగళవారం వారు వినతిపత్రాన్ని అందజేశారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో వీవోఏలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ జీతాలను వెంటనే విడుదల చేయాలని, పేర్కొ న్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ గౌరవాధ్యక్షురాలు ఎ.క మల, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	140, 149, 160
చికెన్ విత్ స్కిన్	268
చికెన్ స్కిన్‌లెస్	278

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

యూరియాను రైతు భరోసా కేంద్రాలు ద్వారా అందించాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అందుబాటులో ఉండే విధంగా యూరియాను సహకార సంఘాల్లో కాకుండా రైతు భరోసా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని బాపులపాడు ఎంపీపీ వై.నగేష్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం బాపులపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నగేష్ అధ్యక్షతన జరిగింది. వ్యవసాయాధికారి రంగనాద్‌బాబు తన శాఖ పని తీరును వివరిం చినపుడు ఎంపీపీ పైవిధంగా స్పందించారు. జడ్పీటీసీ సభ్యురాలు కె. గంగాభవాని కూడా ఎంపీపీకి మద్దతు పలికా రు. మల్లవల్లి ఎంపీటీసీ సభ్యుడు వెంకటనారాయణ తమ గ్రామంలో సొసైటీ ద్వారా అందించిన రైతులకు పూర్తి స్థాయిలో అందలేదని వాపోయారు. ఎంపీడీవో కె.జోగేశ్వరరావు, తహసీల్దార్ మురళీకృష్ణ హాజరయ్యారు.

రహదారుల అభివృద్ధికి కృషి చేయాలి

హనుమాన్‌జంక్షన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరక్టర్‌గా నియమి తులైన స్థానిక జనసేన నాయకుడు గరికిపాటి శివశంకర్‌ను మంగళవారం పలువురు అభినందించారు. జనసేన రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన శివశంకర్‌కు ఏపీఆర్డీసీలో స్థానం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటిం చింది. ఈ నేపథ్యంలో స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌చక్రవర్తి, మెడివ్యాలీ హాస్పిటల్ సిబ్బంది, బీజేపీ కృష్ణాజిల్లా కార్యదర్శి సింగవరపు భాస్కర్‌గణేష్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంత రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని శివశంకర్‌ను కోరారు.





ఓజోన్ డే పురస్కరించుకుని ఉయ్యూరు సెంటర్‌లో విద్యార్థుల మానవహారం.. కానూరు సిద్ధార్థ వర్సిటీ విద్యార్థుల ర్యాలీ

ఓజోన్‌ను సంరక్షించుకోవాలి

ఉయ్యూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఓజోన్ పొరను సంరక్షిం చుకోవాలసిన ఆవశ్యకత అందరిపైనా ఉందని ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ అన్నారు. డిగ్రీ, జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఓజోన్ డే నిర్వ హించారు. ఈ సందర్భంగా ఓజోన్ పొర ప్రాముఖ్యత, దాని వలన భూమిపై జీవరాశులకు కలిగే ప్రయోజనాలు, పొర దెబ్బతి నకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు తెలియజేస్తూ కళాశాల నుంచి ప్రధాన సెంటర్ వరకు నినాదాలతో ప్రదర్శన చేసి మానవహారం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్‌కుమార్, రసాయన శాస్త్ర శాఖ అధిపతి కిషోర్, ఎన్ఎస్ఎస్ కన్వీనర్ కె. శేఖర్‌బాబు, ఎం.ఎల్ .ఎస్. కుమారి, ఎండీ నూర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధార్థ వర్సిటీలో ..

కానూరు: కానూరులోని సిద్ధార్థ యూనివర్సిటీలో వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో మంగళవారం ఓజోన్ దినోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. ఈ ర్యాలీని వర్సిటీ వైస్‌చాన్సలర్ పరుచూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వీసీతోపాటు ఈ ర్యాలీలో రిజిస్ట్రార్ ఎం. రవిచంద్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జె. శివరాంప్రసాద్, ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి. సుష్మా చౌదరి, డీన్ వెంకట్రావులు పాల్గొని ఓజోన్ పొర ప్రాముఖ్యతను తెలిపారు.

భవిష్యత్‌లో హైడ్రోజన్‌దే హవా

● కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు

మొగల్రాజపురం: భవిష్యత్‌లో హైడ్రోజన్ హవా నడుస్తుందని కృష్ణా యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని వీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెట్రో సింథటిక్ ఎనాలిసిస్, గ్రీన్ కెమిస్ట్రీ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్ థెరపీ వల్ల ఆరోగ్యకర మైన కణజాలానికి హాని జరుగుతుందన్నారు. మిథైల్ సేనేట్ చాలా ప్రమాదకరమని, విద్యార్థులు ప్రయోగశాలలో దీనిని చేర్చవద్దని చెప్పారు. పంచదార, బెల్లం బదులు వాడే సాక్రిన్ వాటికన్నా 200 రెట్ల అధిక తీపిని కలిగి ఉంటుందన్నారు. అనంతరం సిద్ధార్థ కాలేజీ కెమిస్ట్రీ విద్యార్థుల ఆధ్వర్యంలో సిద్ధార్థనగర్‌లో ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రిన్సిపాల్ మేకా రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మనోరంజని, కెమిస్ట్రీ హెచ్‌వోడీ డా.పి.టి.ఎస్.ఆర్.కె ప్రసాదరావు, డీన్ రాజేష్ సి. జంపాల, కెమిస్ట్రీ లెక్చరర్ డాక్టర్ సత్యదేవ్, డాక్టర్ రామారావు, డాక్టర్ లక్ష్మి, ఎం.డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



తడి, పొడి చెత్తపై సీఆర్పీలకు అవగాహన కల్పిస్తున్న డీపీవో అరుణ

తడి, పొడి చెత్తపై అవగాహన అవసరం

కంకిపాడు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చెత్త సేకరించే సమయంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి జె. అరుణ అన్నారు. మండలంలోని పునాదిపాడులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో కంకిపాడు, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు చెందిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌కు మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీపీవో అరుణ మాట్లాడుతూ, గ్రామాల్లో చెత్త సేకరించే సమయంలో సిబ్బంది చెత్తను వేర్వేరుగా సేకరించాలని కోరారు. సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తీసుకువచ్చి వాటాని ఏ విధంగా విభజించాలన్న దానిపై రిసోర్స్ పర్సన్స్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో బాబూజి, సునీత, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

● డాక్టర్ కిలారు త్రినాథ్‌కు అవార్డు



ఫిజియోథెరపీ రంగంలో సేవలకు గాను, పోరంకికి చెందిన కిలారు ఫిజియోకేర్ అధినేత డాక్టర్ కిలారు త్రినాథ్ అవార్డు అందుకున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎలైట్ బిజినెస్ అవార్డు-2025 సంవత్సరానికి గాను మోస్ట్ అవుట్‌స్టాండింగ్ ఫిజియోథెరపి క్లీనిక్ ఆఫ్ ది ఇయర్‌గా అవార్డు అందుకున్నారు. -పెనమలూరు

విద్యారంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు

గన్నవరం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో చేపట్టిన సంస్కరణల వల్ల ఆర్థిక రంగానికి, విద్యార్థులకు జరిగిన మేలు ఏమిటో తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్థిక విద్యారంగ సమస్యలపై చేపట్టిన రణభేరి జిల్లా బైక్ ర్యాలీని గన్నవరంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ, 12వ పీఆర్సీ కమిషన్ ఛైర్మన్ రాజీనామా చేసి 15 నెలల గడిచినా మరొకరిని నియమించలేదన్నారు. ఈ కాలంలో ఏ ఒక్కరికి డీఏ కూడా ఇవ్వలేదన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి ఈనెల 25వ తేదీన వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగులకు పోరాటాలు కొత్త కాదన్నారు. ర్యాలీలో యూటీఎఫ్ నాయకులు ఉమామహేశ్వరరావు, బి. కనకారావు, సౌకత్ హుస్సేన్, లెనిన్ బాబు, మరీదు వరప్రసాద్, నాయకులు జీ. రాజబాబు, జీ.వి రవిబాబు, జగతి, బాల సుబ్బమ్మ, ప్రజా సంఘాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడి పరిరక్షణకు యూటీఎఫ్ పోరాటం

ఉయ్యూరు: ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించి రకరకాల యాప్‌ల పేరుతో విద్యార్థులకు పాఠాలు చెప్పనివ్వకుండా ప్రభుత్వం పనిచేయిస్తుందని రాష్ట్ర యూటీఎఫ్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు ఆరోపించారు. విద్యారంగ పరిరక్షణకు యూటీఎఫ్ చేపట్టిన జాతా మంగళవారం ఉయ్యూరు చేరుకోగా సీఐటీయూ, ఇతర ప్రజా సంఘాల నాయకులు స్వాగతం పలికారు. రాష్ట్ర నాయకులు షౌకత్ అసిన్, ఎస్పీ మనోహర్, జిల్లా కార్యదర్శి పీవీ రమణ, జిల్లా కమిటీ సభ్యుడు ఎం.విజయశ్రీ పాల్గొన్నారు. జాతాకు మండల సీఐటీయూ కన్వీనర్ బి. రాజేశ్, పడాల లక్ష్మణరావు, కె.శివనాగేంద్రం, మహిళా నాయకురాలు బి.కీర్తి తదితరులు స్వాగతం పలికారు.



గన్నవరంలో ప్రారంభిస్తున్న రణభేరి జిల్లా బైక్ ర్యాలీ

కంకిపాడు: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆర్థిక, బోధనేతర సమస్యలు తక్షణం పరిష్కరించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వరరావు అన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రణభేరి కార్యక్రమం మంగళవారం కంకిపాడులోని పునాదిపాడు జడ్పీ పాఠశాలకు చేరింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు మనోహర్ కుమార్, ఉమామహేశ్వరరావు, షౌకత్ హుస్సేన్, కనకారావు, ఎం. వరప్రసాద్, బుజ్జయ్య బాబు, శ్రీనివాసరావు, ఏ. పుష్పలత, శ్రీరామ్, పి. రంగారావు, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



ఎల్వోసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

బాధితులకు అండగా ఉంటాం

పెనమలూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సల కోసం ఎల్వోసీల రూపంలో బాధితులకు అండగా ఉంటున్నామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పోరంకి టీడీపీ కార్యాలయంలో గుడ్లవల్లేరుకు చెందిన పండే అనితకు ఏభైవేలు, కంకిపాడుకు చెందిన కనకరత్నకుమారికి అరవై వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్వోసీలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కాసరనేని మురళి, బొంగరాల అబ్రహాం తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: అత్యవసర సమయాల్లో పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ ఉంటుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. పెరికీడుకు చెందిన వెలగపల్లి రంగారావుకు మంజూరైన రూ.25వేల చెక్కును భార్య విజయలక్ష్మికి సోమవారం సాయంత్రం గన్నవరం కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. రంగారావు ఆరోగ్య విషయాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఆంజనేయులు, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎల్వోసీలను అందజేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉయ్యూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ తగ్గించి సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో మేలు చేశారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దీవి చిన్మయ అన్నారు. జీఎస్టీ తగ్గించిన సందర్భాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రధానసెంటర్‌లో నరేంద్రమోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. రైల్వేబోర్డు సభ్యుడు తెల్లాకుల నాగరాజు, పట్టణ పార్టీ జనరల్ సెక్రటరీ ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ రాజకీయ చరిత్ర పుస్తకావిష్కరణకు పార్టీ శ్రేణులు

పోరంకిలోని మురళి రిసార్ట్స్‌లో మంగళవారం జరిగిన ఎన్టీఆర్ రాజకీయచరిత్ర పుస్తకావిష్కరణకు టీడీపీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుం బరావు, ఏఎంసీ ఛైర్మన్ కొండా ప్రవీణ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఆకునూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఊరేగింపుగా వెళ్లారు. జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోలి వసంతకుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు పాలడుగు రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, విజయ ప్రకాశ్ తదితరులు తరలివెళ్లారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

గన్నవరం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం 10 నుంచి మధ్యాహ్న 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయం, సొసైటీ పేట, గాంధీబొమ్మ సెంటర్, గౌడపేట, ప్రభుత్వ ఆస్పత్రి, వీనస్ రోడ్డు, శాంతి థియేటర్, పాత టీడీపీ ఆఫీస్ ప్రాంతాల్లో నెలకొన్న విద్యుత్ లైన్‌ల మరమ్మతులను చేసేందుకు సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదినం

గన్నవరం: మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును సర్పంచ్ నిడమర్తి సౌజన్య కట్ చేసి వైద్య సిబ్బందికి తినిపించారు. పారా రామకృష్ణ, శేషుకుమార్, నిడమర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రగ్బీ ఉమ్మడి జిల్లా జట్టుకు ఉంగుటూరు, వీరవల్లి విద్యార్థులు

ఉంగుటూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రగ్బీ ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు ఉంగుటూరు జడ్పీహైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం చోరగుడి అనిత తెలిపారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 15న గన్నవరం జడ్పీ హైస్కూల్‌లో రగ్బీ జిల్లాస్థాయి జట్టుకు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో తమ పాఠశాల విద్యా ర్థులు ఆయా విభాగాల్లో ఉత్తమ క్రీడా నైపుణ్యాలు ప్రదర్శించి ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల జట్టుకు ఎంపికైనట్టు తెలిపారు. మంగళవారం క్రీడాకారులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయిని ఎస్.కాంతిని ఎస్ఎంసీ ఛైర్మన్ షలి శ్రీనివాసరావు, హెచ్‌ఎం అనిత, ఉపాధ్యాయులు అభినందించారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : కృష్ణాజిల్లా రగ్బీ స్కూల్ గేమ్స్ జట్టుకు వీరవల్లి విద్యార్థులు ఎంపికవడం హర్షణీయమని హెచ్‌ఎం నిర్మల అన్నారు. వీరవల్లి హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పీడీ కోలా వెంకట్రామారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మానుకొండ రమణగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి ఘనస్వాగతం

గన్నవరం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డికి గన్నవరం విమానాశ్ర యంలో ఘనంగా స్వాగతం లభించింది. పెనమలూరు మండలం పోరంకి మురళి రిసార్ట్స్ లో జరగనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం సజీవ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాదు నుంచి ఇండిగో విమానంలో మంగళవారం విచ్చేసారు. ఆప్కాబ్ మాజీ ఛైర్మన్ టీడీ జనార్దన్ గుడివాడ ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ కేవీ శివయ్య మర్యాదపూర్వకంగా మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం లాంజ్ రూమ్ కు వెళ్లి బీజేపీ నేతలను కలిశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ఇతర నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. సీనియర్ నాయకులు చిగురుపాటి కుమారస్వామి, కానూరి శేషమాధవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఎరువుల వాడకం తగ్గించాలి

కంకిపాడు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎరువుల వాడకం తగ్గించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి అన్నారు. మండలంలోని ఉప్పులూరులో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి మాట్లాడుతూ రైతులు ఎరువుల వినియోగంపై దృష్టి పెట్టాలన్నారు. ఎరువులు, యూరియా కొరతను అధిగమించేందుకు సేంద్రియ వ్యవసా యంపై ఆసక్తి కనబర్చాలని సూచించారు. అదే విధంగా రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఎకరాకు ఒక బస్తా యూరియా తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామర్రు ఏడీ స్వర్ణలత, ఏవో ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో అంధకారం

● చీకటిలో ప్రయాణికులు ● కొవ్వొత్తుల వెలుగులో కంట్రోలర్ విధులు

ఉయ్యూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు బస్టాండ్‌లో మంగళవారం విద్యుత్‌లేక అంధకారం అలుముకో వడంతో ప్రయాణికులతో పాటు సిబ్బంది ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం నుంచి బస్టాండ్ ఆవరణలో విద్యుత్ లేకపోవడంతో ఫ్యాన్‌లు తిరగక ఉక్కపోతతో బస్సులకోసం వేచి ఉండే ప్రయాణికులు ఇబ్బందిపడగా రాత్రి కూడా లైట్లు వెలగగ పోవడంతో చీకటిలో సిబ్బంది, ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారు. బస్టాండ్‌కు వచ్చే బస్సుల హెడ్‌లైట్లు, కొవ్వొత్తుల వెలుగులో డ్యూటీ కంట్రోలర్ విధులు నిర్వహించాలిసిన పరిస్థితి నెలకొంది.

NAME CHANGE DECLARATION

I, Uppala Suresh Babu, S/o Sambasiva Rao, resident of H.No. 4-100, Vaikuntapuram, Gosala Village, Penamaluru Mandal, declare that my name in the 10th Class Marks List is wrongly printed as Uppala Suresh. The correct name is **Uppala Suresh Babu.**

విమాన ప్రయాణికుల సేవా దినోత్సవం నేడు

● ప్రత్యేక కార్యక్రమాలు : విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి



మాట్లాడుతున్న విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి

గన్నవరం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ నెల 17వ తేదీన యాత్రి సేవ దివస్ (ప్రయాణికుల సేవ దినోత్సవం) నిర్వహించనున్నట్లు విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీ కాంత రెడ్డి తెలిపారు. విమానాశ్రయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విమాన ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే సేవా దివస్ ప్రధాన లక్ష్యమన్నారు. యాత్రి సేవా దివస్‌లో భాగంగా బుధవారం విమానాశ్రయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణికులందరికీ స్వాగతం, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు, రక్తదాన కార్యక్రమం, క్యాబ్/టాక్సీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విమానాశ్రయం గురించి పాఠశాల పిల్లలకు పరిచయం కార్యక్రమం, విమానయాన రంగంలో కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జానపద నృత్యం, ప్రముఖ వ్యక్తులు, సీనియర్ పౌరులచే మొక్కలు నాటడం, దేశభక్తి అంశంపై పాఠశాల విద్యార్థులు, చిన్నారులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడ విమానాశ్రయంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సేవల సమాచారం ప్రయాణికులకు ప్రదర్శిస్తామన్నారు. విమానాశ్రయ అధికారులు శ్రీహరిరావు, అంకిత్ జైస్వాల్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

● మరో యువకుడికి గాయాలు ● లక్ష్మీనరసింహాపురంలో ఘటన



మృతుడు పవన్

నందివాడ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : దేవీశరన్నవరాత్రులకు ఇనుప పందిరి వేస్తుండగా విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందగా, మరొక యువకుడు గాయపడిన సంఘటన లక్ష్మీనరసింహాపురంలో మంగళవారం సాయంత్రం జరిగింది. ఏలూరు జిల్లా పెదవేగి మండలం గార్లమడుగు గ్రామానికి చెందిన పది మంది లక్ష్మీనరసింహాపురంలో దేవీనవరాత్రుల పందిరి వేసేందుకు వచ్చారు. పోతురాజు, పవన్, అర్జున్ ఇనుప పైపులు బిగిస్తుండగా పవన్ (24) చేతికి విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై కిందపడిపోయాడు. వెంటనే అతడిని గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అదే పైపుపై పని చేస్తున్న అర్జున్(20) కూడా విద్యుదాఘాతానికి గురై గాయాలు కావటంతో గుడివాడ ఈవీఆర్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి బాగానే ఉందని డాక్టర్లు చెప్పారు. పోతురాజు వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

రిజిస్టర్ పోస్టులో ఇంటికే స్మార్ట్ రేషన్‌కార్డు

● రూ.35 చెల్లిస్తే చాలు ● ప్రభుత్వం వినూత్న ప్రయోగం

మొగల్రాజపురం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్మార్ట్ కార్డు తీసుకోని వారి కోసం కూటమి ప్రభుత్వం వినూత్న ప్రయోగం చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డును నేరుగా లబ్ధిదారుని ఇంటికి చేర్చడానికి రంగం సిద్ధం చేస్తోంది. నవంబరు నుంచి రిజిస్టర్ పోస్టు ద్వారా స్మార్ట్ కార్డులు లబ్ధిదారుని ఇంటికే చేర్చడానికి పోస్టల్ సేవలను వినియోగించనున్నారు. రిజిస్టర్ పోస్టు ద్వారా స్మార్టు కార్డు ఇంటికి రాగానే లబ్దిదారుడు కేవలం రూ.35 చెల్లిస్తే చాలు. రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు ఎన్టీయార్ జిల్లాలో స్మార్ట్ కార్డుల పంపిణీ కొనసాగుతోంది. దాదాపు 84 శాతం కార్డులు పంపిణీ పూర్తిచేశారు. మిగిలిన కార్డులు చాలా వరకు గతంలో కార్డు పొంది ఇప్పుడు వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారివే ఉన్నాయి. ఇల్లుమారగానే చిరునామాతో పాటు కొత్త ఇంటి వద్ద ఉన్న రేషన్‌షాపుకు రేషన్ కార్డును మార్చుకోక పోవడంతో వీరంతా కార్డులు పొందలేకపోయారు. ఇటువంటి వారికి రిజిస్టర్ పోస్టు ద్వారా కార్డు పొందే అవకాశం బాగా ఉపయోగపడుతుంది.ఇప్పటికే స్మార్ట్ కార్డులు పొందిన వారు తమ కార్డులో అక్షర దోషాలు, ఇతర పొరపాట్లు ఉంటే వాటిని సరిచేసుకోవడానికి పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ మరొక అవకాశం ఇచ్చారు. ఇలాంటి వారంతా అక్టోబరు 31లోగా మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మార్పులు చేసిన కార్డులు వారికి ఉచితంగా అందిస్తారు. మన మిత్ర యాప్ ద్వారా కూడా మార్పుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జట్ల ఎంపిక పోటీలు 22 నుంచి

విజయవాడ (స్పోర్ట్స్), సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బాల,బాలికల జట్ల ఎంపిక పోటీలు ఈనెల 22వ తేదీ ఉదయం 9గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రారంభమవుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. కబడ్డీ, నెట్‌బాల్, టైక్వాండో ఎంపికలు జరుగుతాయన్నారు. ఈనెల 23వ తేదీ ఉదయం 9 గంటలకు మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ కళాశాలలో రగ్బీ జట్ల ఎంపికలు జరుగుతాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ప్రస్తుతం చదువుతున్న కళాశాల ప్రిన్సిపాల్ సంతకంతో ఉన్న పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో హాజరుకావాల్సిందిగా కోరారు. పాలిటెక్నిక్, ఐటీఐ, ఓపెన్ ఇంటర్ చదివే క్రీడాకారులు పాల్గొనే అవకాశం లేదన్నారు. ఇతర సమాచార కోసం వి.రవికాంత్, సెల్ నెంబర్ 9440112455 లో సంప్రదించాల్సిందిగా కోరారు.

హైందవ సంప్రదాయాలకు విరుద్ధంగా దసరా సెలవులు

● పొరపాటును సరిదిద్దాలి : యూటీఎఫ్ కన్వీనర్ శ్రీనివాస్

విజయవాడ (గాంధీనగర్), సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : హైందవ సంప్రదాయాలకు విరుద్ధంగా పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే స్పందించాలని ఐక్య ఉపాధ్యాయ వేదిక (యూటీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఆర్‌వివిఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులకు అతి ముఖ్యమైన దసరా (దేవీనవ రాత్రులు) సందర్భంగా ఉమ్మడి రాష్ట్రంలో మహాలయ అమావాస్య నుంచి విజయదశమి వరకు పాఠశాలలకు గతంలో సెలవులు ప్రకటించే వారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం నేటికి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ దానికి విరుద్ధంగా దసరా సెలవులు ప్రకటించి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి స్పందించి పొరపాటును సరిదిద్ది హైందవ సంప్రదాయాలను గౌరవించి, హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలను పరిగణనలోకి తీసుకోకుండా పాఠశాల విద్యాశాకాధికారులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు.

ఘనంగా సజీవ చరిత్ర పుస్తకావిష్కరణ

● భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

పెనమలూరు, సెప్టెంబరు16 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ ప్రభుత్వంపై కుట్ర చేసి బర్తరఫ్ చేయడంతో ఆయన ప్రజల్లోకి వెళ్లి తిరిగి అధికార పీఠాన్ని అధిరోహించడంలో జరిగిన 1984 నాటి పరిణామాలు, ఈఘటనతో రాష్ట్ర, దేశ రాజకీయాల్లో వచ్చిన పెను మార్పులు, ఆనాటి ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం ప్రస్తుత తరాలకు, భావి తరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ నేతృత్వంలో విక్రం పూల బృందం రచించిన సజీవ చరిత్ర పుస్కతకావిష్కరణ కార్యక్రమం పోరంకి మురళి రిసార్ట్సులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఆనాటి ఘటనలకు ప్రత్యక్ష సాక్షులు, త్రిపుర గవర్నర్ ఎస్.ఇంద్రసేనారెడ్డి, ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, నందమూరి రామకృష్ణ హాజరయ్యారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రభుత్వ బర్తరఫ్, ఎన్టీఆర్ అరెస్టు, తిరిగి నెలలోనే ప్రజా మద్దతుతో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పీఠమెక్కిందీ తదితర విషయాలను వక్తలు గుర్తు చేశారు. ఈ ఘటనలను భవిష్యత్ తరాలకు అందించాలన్న దృక్పథంతో పుస్తకాన్ని రచించినట్లు ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్, రచయిత విక్రం పూల తెలిపారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మంత్రులు కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కామినేని శ్రీనివాస్, వర్లకుమార్ రాజా, తంగిరాల సౌమ్య, కాగిత కృష్ణ ప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, నన్నపనేని రాజకుమారి, నెట్టెం రఘు రాం, అనుమోలు ప్రభాకరరావు, వెలగపూడి శంకర బాబు, యార్లగడ్డ సుచిత్ర తదితరులు హాజరయ్యారు. కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఏర్పాట్లు పరిశీలించారు.

వాణిజ్య అవసరాలకు వినియోగించొద్దు

● గొడుగుపేట వేంకటేశ్వరస్వామి భూముల విషయంలో హైకోర్టు ఆదేశం
● గ్రావెల్‌ను తొలగించి దేవాలయ భూమిని పూర్వస్థితికి తీసుకురండి
● కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశం ● తదుపరి విచారణ అక్టోబర్ 6కి వాయిదా

అమరావతి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం గొడుగుపేట శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన విజయవాడ, గొల్లపూడి గ్రామం పరిధిలోని వ్యవసాయ భూములను విజయవాడ ఉత్సవ్ పేరిట వాణిజ్య అవసరాలకు వినియోగించడానికి వీల్లేదని హైకోర్టు తేల్చి చెప్పింది. సదరు భూములను గ్రావెల్, క్వారీ వ్యర్థాలతో నింపవద్దని అధికారులను ఆదేశించింది. దేవస్థానం భూములను ఇతర వాణిజ్య కార్యక్రమాల వినియోగానికి ప్రతిపాదించవద్దని అధికారులను స్పష్టం చేసింది. ఇప్పటికే ఆ భూముల్లో పోసిన గ్రావెలను తొలగించి, భూమిని పూర్వస్థితికి తీసుకురావాలని ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులుగా ఉన్న దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను అక్టోబర్ 6కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, గొల్లపూడి గ్రామం పరిధిలోని వివిధ సర్వేనెంబర్లలో ఉన్న మచిలీపట్నం గొడుగుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన 34.99 ఎకరాల భూమిని విజయవాడ ఉత్సవ్ పేరుతో వాణిజ్య అవసరాలకు కేటాయించడాన్ని సవాల్ సవాల్ చేస్తూ మచిలీపట్నానికి చెందిన బూరుగడ్డ సుజయ్‌కుమార్, మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం మంగళవారం విచారణకు రాగా పిటిషనర్ల తరఫున న్యాయవాది జె.వి.ఫణిదత్ వాదనలు వినిపించారు. విజయవాడ ఉత్సవ్ పేరుతో శాశ్వత ప్రాతిపదికన వార్షిక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూమిని కేటాయిస్తున్నారన్నారు. భూముల వినియోగానికి ఆమోదం తెలపాలని కోరుతూ దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జూలై 22న లేఖ రాశారన్నారు. వ్యవసాయ భూమిని ఆరు అడుగుల మేర గ్రావెల్, క్వారీ వ్యర్థాలతో నింపి చదును చేస్తున్నారన్నారు. ఇకపై ఆ భూమి వ్యవసాయం చేయడానికి పనికి రాదన్నారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్‌జీపీ ఎస్.ప్రణతి వాదనలు వినిపిస్తూ, ఎగ్జిబిషన్ నిర్వహించ తలపెట్టిన స్థలం వ్యవసాయ భూమి కాదన్నారు. సంబంధిత భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉందన్నారు. వ్యవసాయేతర భూములను లీజు ప్రాతిపదికన వాణిజ్య కార్యకలాపాలకు కేటాయించే అధికారం దేవదాయశాఖ కమిషనర్‌కు ఉందన్నారు. భూములను వ్యవసాయేతర భములుగా మారుస్తూ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను కోర్టు ముందు ఉంచుతామన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు సొసైటీ ఫర్ వైబ్రెంట్, విజయవాడ సంబంధిత దేవస్థానం ఈవో పేరు మీద రూ.45 లక్షల చెక్కులు జారీ చేసిందన్నారు. భూముల నుంచి దేవస్థానానికి ఆదాయం చేకూర్చేందుకే ఎగ్జిబిషన్ నిర్వహణకు భూములు కేటాయించాలని అధికారులు నిర్ణయించారన్నారు. ఎగ్జిబిషన్ కేవలం 56 రోజులకే పరిమితం అన్నారు. భూముల లీజు విషయంలో నిబంధనలకు అనుగుణంగానే నడుచుకున్నామన్నారు. ప్రక్రియను నిలువరిస్తూ ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయవద్దని కోరారు. ఇరు వైపుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి గొడుగుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగించవద్దని అధికారులకు స్పష్టం చేశారు.



గోల్ఫ్ కోర్స్ ఏర్పాటులో తదుపరి చర్యలు తీసుకోవద్దు

ఎన్టీఆర్‌జిల్లా, గొల్లపూడి గ్రామం పరిధిలోని గొడుగుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన ఐదు ఎకరాల భూమిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని అధికారులను హైకోర్టు ఆదేశించింది.

దేవస్థానం భూములను ఆధ్యాత్మిక, మతపరమైన కార్యక్రమాలకు తప్ప ఇతర అవసరాలకు కేటాయించే అధికారం జిల్లా కలెక్టర్‌కు లేదని స్పష్టం చేసింది. దేవుడి ఆస్తులకు న్యాయస్థానాలు శాశ్వత సంరక్షకులనే విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొంది. న్యాయస్థానాలు ఎల్లప్పుడు దేవాలయాల ఆస్తులను కాపాడాలని తెలిపింది. గోల్ఫ్‌కోర్స్ ఏర్పాటు విషయంలో ముందుకెళ్లవద్దని అధికారులను ఆదేశిస్తూ, ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబరు 10కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు.

ఎన్టీఆర్‌జిల్లా, గొల్లపూడి గ్రామం పరిధిలోని గొడుగుపేట వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన ఐదు ఎకరాల భూమిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోరుతూ దేవదాయశాఖ ముఖ్యకార్యదర్శికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ప్రతిపాదిస్తూ ఈ ఏడాది జూలై 22న రాసిన లేఖను సవాల్ చేస్తూ మచిలీపట్నానికి చెందిన బూరగడ్డ సుజయ్‌కుమార్, మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యం సోమవారం విచారణకు రాగా పిటిషనర్ తరపు న్యాయవాది జె.వి.ఫణిదత్ వాదనలు వినిపించారు. దేవస్థానం భూములను వాణిజ్య అవసరాలను వినియోగించడానికి వీల్లేదన్నారు. ప్రభుత్వన్యాయవాది వాదనలు వినిపిస్తూ, గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు ప్రతిపాదన దశలో ఉందన్నారు.

ముప్పాళ్లలో పథకాల అమలు భేష్

● జాతీయ మీడియా బృందం వెల్లడి ● అభివృద్ధి పనుల పరిశీలన



ముప్పాళ్ల గ్రామంలో పర్యటిస్తున్న జాతీయ మీడియా బృందం

చందర్లపాడు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ముప్పాళ్ల గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలులో ప్రజల సహకారం శ్లాఘనీయమని జాతీయ మీడియా ప్రతినిధి బృందం పేర్కొంది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం అందుకున్న ముప్పాళ్ల గ్రామాన్ని జాతీయ మీడియా ప్రతినిధులు మంగళవారం సందర్శించారు. పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైన్‌ల నిర్మాణంతో పాటు సామాజిక భద్రత, మహిళా రక్షణ తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ముప్పాళ్ల గ్రామానికి 2022-23 కు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పురస్కారం అందజేసింది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అవార్డు అందుకున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన ముప్పాళ్ల పంచాయతీకి కేంద్రం కోటి రూపాయల నిధులు అందజేసింది. ముప్పాళ్ల గ్రామం ఈ పురస్కారానికి ఎంపిక కావడానికి గల కారణాలు, ఇక్కడ నెలకొన్న పరిస్థితులు, అభివృద్ధి క్రమంలో నడిచిన విధానంపై ప్రెస్ ఇన్ఫర్‌మేషన్ బ్యూరో ఆధ్వర్యంలో జాతీయ మీడియా సభ్యులు అధ్యయనం చేశారు. గ్రామంలో పర్యటించిన మీడియా బృందం ప్రజలతో మాట్లాడింది. జిల్లా పంచాయతీల ఇన్‌చార్జి లావణ్య, గ్రామ కార్యదర్శి సాయి కుమార్ గ్రామ పాలనా విధానాలను, ప్రభుత్వం, ప్రజల సహకారంతో సాధించిన అభివృద్ధిని వివరించారు. ఆరోగ్యం, రెవెన్యూ, సంక్షేమం, ఇంజనీరింగ్, వ్యవసాయం వంటి అంశాలను ఫొటోలతో ప్రదర్శించారు. గ్రామంలో సాగవుతున్న ఉద్యాన వన పంటలను వివరించారు. గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా నిల దొక్కుకొనేందుకు ఉద్యాన వన పంటలు ఎంతగా దోహదపడతాయో వివరించారు. అంగన్వాడీ, డ్వాక్రా పనితీరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నిర్వహణ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ముప్పాళ్ల గ్రామంలో ప్రారంభించిన పీ-4 గురించి జాతీయ మీడియా ప్రతినిధులు ఆరా తీశారు. పథకం విధివిధానాలు తెలుసుకున్న ప్రతినిధి బృందం లబ్ధిదారులతో మాట్లాడింది. సామాజిక పెన్షన్లు, తల్లికి వందనం, పసల్ భీమా, మాతృవందనం, పోషణ్ మహాన్, జలజీవన్ మిషన్, వాట్సప్ పాలన తదితర అంశాలపై నిశిత పరిశోధన చేశారు. గ్రామంలోని మహిళా రక్షణ కమిటీలు, కుటుంబ సలహా కమిటీలు, విపత్తు నివారణ కమిటీలు, ప్రధాన మంత్రి సూర్యఘర్ అమలు పరిశీలించారు. పెద్దయెత్తున ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరుస్తున్న అధికారులను, ప్రభుత్వాన్ని మీడియా బృందం కొనియాడింది. సర్పంచ్‌తోపాటు అసిస్టెంట్ డైరెక్టర్ తోట చందన, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సెర్ప్ కార్యాలయం తరలింపుపై ఆందోళన

● ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మహానాడు రోడ్డుకు మార్పు ● దూరాభారం అవుతుందంటున్న సిబ్బంది

అమరావతి, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి): గ్రామీణ పేదరిక నిర్మూలన పథకం(సెర్ప్) సీఈవో కార్యాలయాన్ని విజయవాడ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆటోనగర్ మహానాడు రోడ్డులోని యునైటెడ్ టవర్స్‌లోకి మారుస్తూ గ్రామీణాభివృద్ధి శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ కరుణ వాకాటి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ భవనంలో సెర్ప్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇదే భవనంలో ఆర్టీసీతోపాటు పలు రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి డీఆర్‌డీఏ అధికారులు, వెలుగు సిబ్బంది ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న ఈ కార్యాలయానికి రావడం సులువుగా ఉంటోంది. కార్యాలయ సిబ్బంది కూడా ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే సెర్ప్ సీఈవోగా కరుణ బాధ్యతలు తీసుకున్న తర్వాత కార్యాలయాన్ని తరలించాలని నిర్ణయించడంతో సిబ్బంది కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు ఎక్కువగా పనిచేస్తున్న కార్యాలయాన్ని... అంతగా జన సంచారం లేని మహానాడు రోడ్డులోకి మార్చడం సరైన నిర్ణయం కాదని అంటున్నారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని కార్యాలయాన్ని తరలిస్తున్నారని వాపోతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం వచ్చేవారికి వ్యయప్రయాసలు తప్పవని ఆందోళన చెందుతున్నారు.

రంగా వర్సిటీలో పీజీ సీట్లకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువు పెంపు

అమరావతి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2025-26 సంవత్సరానికి వివిధ విభాగాల్లో ఎమ్మెస్సీ, ఎంటెక్, ఎంబీఏ(ఏబీ), పీహెచ్‌డీ, ఎంబీఏ(ఏబీ-ఎస్ఎఫ్‌క్యూ) ప్రోగ్రాముల్లో సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 18 వరకు గడువు పొడిగించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు నమోదు చేసి, హార్డ్ కాపీని వ్యక్తిగతంగా లేదా పోస్టు ద్వారా ఈ నెల 22లోగా వర్సిటీ రిజిస్ట్రార్‌కు అందించాలని సూచించారు.

మత్స్యశాఖ పథకాల అమలుకు తాజా మార్గదర్శకాలు జారీ

అమరావతి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మత్స్యశాఖలో రూ.50 లక్షల కంటే ఎక్కువ విలువ గల లబ్ధిదారుల పథకం, ప్రాజెక్టులు సజావుగా అమలు చేయడానికి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం.. కొన్ని సవరణలతో మంగళవారం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. అలాగే ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద రూ.50 లక్షల కంటే తక్కువ, రూ.50 లక్షల కంటే ఎక్కువ వ్యయంతో గ్రౌండింగ్ చేసిన యూనిట్లలో వాస్తవ పరిస్థితిని నిర్ధారించడానికి జిల్లా మత్స్యశాఖ అధికారి చైర్మన్‌గా కమిటీని నియమిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.





ఎన్‌ఫోర్స్‌మెంటు సందర్భంగా పోలీసులు ఆపిన వాహనాలు, నిబంధనలు పాటించని వారికి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

ట్రాఫిక్ రీల్స్

● ఎన్‌ఫోర్స్‌మెంట్ సమయంలో యూట్యూబర్లు
● వాహన తనిఖీల చిత్రీకరణ ● వాహనదారుల ఆగ్రహం

(ఆంధ్రజ్యోతి - విజయవాడ/ సత్యనారాయణపురం)

ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీల సమయంలో కొంతమంది యూట్యూబర్లను చుట్టూ పెట్టుకుంటున్నారు. వ్యూస్ కోసం యూట్యూబర్లు రీల్స్ చేస్తుంటే ట్రాఫిక్ పోలీసులు యాక్షన్ చేస్తున్నారు. విజయవాడ నగరంలో ఈ అంశం ట్రాఫిక్ పోలీసులను ఇరకాటంలో పెడుతోంది. నిబంధనలు పాటించకపోతే జరిమానా విధించడం వరకు ఓకే... తమను ఎలా వీడియోల్లో చూపిస్తారంటూ వాహనదారులు ఎదురు తిరుగుతున్నారు. మూడో ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కొద్దిరోజుల క్రితం సరిగ్గా ఇదే జరిగింది. వాహనాల తనిఖీ నిర్వహించడం వరకు బాగానే ఉన్నా చుట్టూ ఉన్న యూట్యూబర్ల కారణంగా విమర్శలను మూటగట్టుకున్నారు.

ఇదీ పరిస్థితి : ట్రాఫిక్ పోలీసులు నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. విజయవాడ మూడో ట్రాఫిక్ స్టేషన్ అధికారులు బీఆర్టీఎస్ ఫుడ్ కోర్టు వద్ద కొద్దిరోజుల క్రితం నిర్వహించిన తనిఖీ వివాదాస్పదమైంది. మూడు బైక్‌లపై వెళ్తున్న యువకులను ఆపి రికార్డులు తనిఖీ చేశారు. ఈ ఆరుగురు మద్యం మత్తులో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. వారిని తనిఖీ చేస్తున్న దృశ్యాలను ఓ యూట్యూబర్ వీడియో తీస్తున్నాడు. దీంతో అక్కడే ఉన్న ఆర్ఎస్సైలో నాలుగో సింహం బయటకు వచ్చింది. యువకులను ఆపి దురుసుగా ప్రవర్తించారు. దీంతో యువకులు, స్థానికులు ఎదురు తిరిగారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఇన్‌స్పెక్టర్ యువకులకు కౌన్సెలింగ్ చేసి పంపేశారు. ట్రాఫిక్ పోలీసులు ఎక్కడ తనిఖీలు చేస్తుంటే అక్కడ యూట్యూబర్లు వాలిపోతున్నారు. రీల్స్ కోసం, వీడియోల కోసం వారే కొన్ని చోట్ల వాహనాలను ఆపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆపాల్సిన తమ వాహనాలను యూట్యూబర్లు ఎలా ఆపుతారని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

ఎన్‌ఫోర్స్‌మెంటుకు దూరంగా వాహనాలు.. ఫోన్ పే : ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రదేశాలో వాహనాలను పోలీసులు అక్కడే ఆపుతారు. ఫోన్‌లో ఉన్న ఈ పరివాహన్ యాప్‌లో వాహనం నెంబరు టైపు చేసి ఎన్ని చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయో తెలుసుకుని, పెండింగ్ ఉంటే వెంటనే చెల్లింపులు చేయిస్తున్నారు. కొన్ని చోట్ల వాహనాలను దూరంగా ఆపుతున్నారు. ఈ వాహనాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రదేశానికి దూరంగా ఎందుకు ఆగుతున్నాయో ట్రాఫిక్ పోలీసులకు, వాహనదారులకు తప్ప మిగిలిన వారికి తెలియడం లేదు. కొద్దిరోజుల క్రితం మూడో ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో ఓ న్యాయవాదిని పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో భాగంగా ఆపారు. ఆయనకు జరిమానా విధిస్తున్నట్టు చెప్పారు. ఓ కానిస్టేబుల్ ఆయనను కొంతదూరం తీసుకెళ్లి తన సోదరుడి ఫోన్‌పే నంబరుకు రూ.1400 ఆన్‌లైన్‌లో బదిలీ చేయించుకున్నాడు. దీనిపై ఆ యన కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేశారు. కొన్ని చోట్ల వాహనదారుల నుంచి వసూలు చేసే డబ్బులను సమీపంలో ఉన్న వ్యాపార సంస్థల క్యూఆర్ కోడ్‌లను ఉపయోగించుకుంటున్నారు.

తప్పు చేస్తే అరెస్టు చేసి జైలుకు పంపండి

● రంగనాయకస్వామి భూములు అధికారికంగానే కొన్నా : మాజీ మంత్రి పేర్ని నాని

మచిలీపట్నం, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తాను తప్పు చేసి ఉంటే కేసులు నమోదు అరెస్టు చేసి జైలుకు పంపాలని, అందుకు తాను సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మచిలీపట్నంలోని రంగనాయకస్వామి గుడి భూమిని కుటుంబసభ్యుల పేరుతో అధికారపూర్వకంగానే కొనుగోలు చేశానన్నారు. మచిలీపట్నంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన గొల్లపూడిలోని 40 ఎకరాల భూములు 99సంవత్సరాలు లీజుకు తీసుకునేందుకు టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్న విషయాన్ని బయటపెట్టానన్నారు. ఈ కారణంతోనే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. గతంలో రంగనాయక స్వామి ఆలయ భూములు వేలంలో పాల్గొనేందుకు టీడీపీ సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్ చలానా చెల్లించి సతీమణితో కలసి వేలంపాటలో పాల్గొన్నది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. తనపై ఆరోపణలు చేసి న ఈడీకి, ఇన్‌కంట్యాక్స్ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఐ.దిలీప్‌కుమార్ ఆరో వార్డులో తమ పార్టీ తరపున పోటీ చేసేందుకు టిక్కెట్ ఇవ్వాలని తన వద్దకు కొందరు మనుషులను పంపించారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, పట్టాభి, ఇతర టీడీపీ నాయకులు మచిలీపట్నం వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన గొల్లపూడిలోని భూములను ఉత్సవాల పేరుతో లీజుకు తీసుకున్నారన్నారు. విజయవాడ కనక దుర్గమ్మ గుడిలో లో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగుతుంటే, గొల్లపూడిలో ఆలయ భూమిలో ప్రత్యామ్నాయంగా ఉత్సవాలు నిర్వహించడం ఏమిటని అయన అన్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయ భూములను 99 సంవత్సరాలపాటు లీజుకు తీసుకునే ఎత్తుగడలో భాగంగా 30 ఎకరాలను రూ.3 కోట్ల నుంచి రూ.4 కోట్ల రూపాయలతో మెరకచేశారన్నారు. ఆ స్థలంలో ఇక్కడ బార్ అండ్ రెస్టారెంట్‌లు ఏర్పాటు చేస్తారని ఆయన ఆరోపించారు. భూములను లీజుకు తీసుకున్న రైతులకు రూ.15 లక్షలు చెల్లించారని, ఆలయానికి రూ.45 లక్షలు ఇచ్చారని, ఈ నగదును ఎక్కడి నుంచి తెచ్చారని ప్రశ్నించారు.

రవీంద్ర అక్రమ కట్టడాలు ఇవిగో..

మంత్రి కొల్లు రవీంద్ర బందరుకోటలో గెస్ట్ హౌస్, చేపల మార్కెట్ సమీపంలో బహుళ అంతస్తుల సముదాయం, సుల్తానగరం సమీపంలో రైస్‌మిల్లు కడుతున్నారని, వీటికి ఇంత వరకు అనుమతులు తీసుకోలేదన్నారు. కూలీలకు రోజుకు రూ.2.50లక్షలు చెల్లింపులు చేస్తున్నారని, ఈ నగదు ఎక్కడినుంచి వస్తోందని ప్రశ్నించారు. బొంతా వెంకన్నతోట వద్ద 100 ఎకరాల భూమిని మంత్రి ఇటీవల కొనుగోలు చేశారని, విజయవాడలో అద్దెలు వచ్చే పెద్ద భవనాన్ని కొనుగోలు చేశారని, వీటిని కొనడానికి నగదు ఎక్కడినుంచి తెచ్చారని అన్నారు. హైదరాబాద్‌లో 10 వేల అడుగులవిస్తీర్ణం ఉన్న భవనాన్ని కొనుగోలు చేశారని, ఈ భవనంలో ప్రస్తుతం టైల్స్ వేస్తున్న మాట నిజం కాదా అన్నారు. విశాఖపట్నం, గిలకలదిండి, విశాఖపట్నం, నరసాపురం, చీరాల, నిజాంపట్నం తదితరహార్బర్లలో బయోడీజిల్‌ను తన మనుషులను పెట్టి విక్రయిస్తున్నారని, లీటరు డీజిల్ రూ.68లకు కొని రూ.78 లకు విక్రయిస్తున్నారని, వీటికి పన్నులు జీఎస్టీ చెల్లించడం లేదని ఆరోపించారు.

నవోదయ 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి 11వ తరగతి సైన్స్ స్ట్రీమ్‌లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు వేలేరు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ డి. ఏదునందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, మొదట దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తామన్నారు. 2024-25 విద్యాసంవత్సరంలో కనీసం 60 శాతం మార్కులతో(సైన్స్, గణితం) పదవ తరగతి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు టీసీ, మార్కుల మెమోరాండమ్ తదితర పత్రాల ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో విద్యాలయ పని సమయాల్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 23వ తేదీ చివరి తేదీ అని ప్రిన్సిపాల్ ఏదునందన తెలిపారు.

వ్యసనాలకు చికిత్స పొందిన వ్యక్తులపై కరుణ చూపాలి



మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

విజయవాడ రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మద్యపానం, మాదక ద్రవ్యాల వంటి వ్యసనాలకు చికిత్స తీసుకున్న వ్యక్తుల పట్ల కరుణ చూపాలని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. నున్నలోని ఇండ్లాస్ శాంతివన్‌ను గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి మంగళవారం సందర్శించారు. ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికారు. గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శాంతివన్‌లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అనుభవాలను తెలుసుకున్నారు. మానసిక ఆరోగ్యం, వ్యసనం అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలైన రోగులకు పునరావాసం కల్పించి అంకిత భావంతో సేవ చేస్తున్న ఇండ్లాస్ శాంతివన్ సేవలను అభినందించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ వ్యసనాలకు అలవాటు పడిన వారు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యక్తిగత జీవితం బాగుంటుందన్నారు. డాక్టర్ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ శాంతివన్ ప్రారంభించిన నాటి నుంచి ఐదు వేల మందికి పైగా చికిత్స అందించి కొత్త జీవితాన్ని ఇచ్చామన్నారు. ఇండ్ల విశాల్ రెడ్డి, నున్న పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)



బ్రాయిలర్ బర్డ్	140 , 149, 160
చికెన్ విత్ స్కిన్	268
చికెన్ స్కిన్‌లెస్	278

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 545

ఘనంగా అష్టోత్తర శతనామార్చన

గుడివాడ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి) : స్థానిక పాటిమీద వేంచేసిన యున్న వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్‌స్వామి వారి ఆదేశాలతో శ్రీకృష్ణాష్టమి, జయంతి వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతములతో అభిషేకాలు, ఉట్టి కొట్టుట, అష్టోత్తర శతనామార్చన వైష్ణవ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. ఆలయ ఈవో వేణుగోపాలరావు, ఆలయ మాజీ చైర్మన్ ఇందిరారమణరావు, అప్పలాచార్యులు, ఆండాళ్ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.



స్వామివారిని ఊరేగిస్తున్న ఆలయ పూజారులు



కొండలమ్మ ఆలయ హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

కొండాలమ్మ హుండీ ఆదాయం రూ.18.94లక్షలు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. 40 రోజులకు గాను రూ 18.94 లక్షలు, 300 మిల్లీగ్రాముల బంగారం, 27 గ్రాముల వెండిని అమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. గ్రేడ్ -1 కార్య నిర్వహణాధికారి అరుణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కించారని కొండలరావు తెలిపారు. కర్యాక్రమంలో గుడ్లవల్లేరు పోలీసులు, వడ్లమన్నాడు ఇండియన్‌బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా 'చెత్త' రిక్షాలు

● వినియోగం లేక పాడైపోతున్న రిక్షాలు
● పట్టించుకోని అధికారులు

(ఆంధ్రజ్యోతి - తోట్లవల్లూరు): పంచాయతీకి చెందిన ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలు, మామూలు రిక్షాలు పాడైపోయి మట్టిలో కలిసిపోతున్నాయి. గ్రామంలోని చెత్తను సేకరించాల్సిన రిక్షాలు వినియోగం లేక తుప్పుపట్టిపోయాయి. జడ్పీ హైస్కూల్ వద్ద వాటర్ ట్యాంకు స్థలంలో కొన్ని సంవత్సరాల నుంచి రెండు ఎలక్ట్రిక్ రిక్షాలు, నాలుగు మామూలు రిక్షాలు కదపకుండా ఉన్నాయి. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మించిన తరువాత స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద గ్రామంలో ఇంటింటికీ తిరిగి తడి, పొడి చెత్తను సేకరించేందుకు రెండు ఎలక్ట్రిక్ రిక్షాలు, నాలుగు మామూలు రిక్షాలను 2019కి ముందు టీడీపీ ప్రభుత్వం సరఫరా చేసినట్టు చెపుతున్నారు. అయితే చెత్త సేకరణ నాటి నుంచి నేటి వరకు మొక్కుబడిగా సాగటంతో వీటి వినియోగం లేకుండా పోయింది. ప్రస్తుతం గ్రామంలో ఒక వ్యానులో మాత్రమే చెత్తను సేకరిస్తున్నారు. పదివేల జనాభా ఉన్న తోట్లవల్లూరులో తడి, పొడి చెత్త సేకరణ ఒక్క వ్యానుతో పూర్తికాని పరిస్థితి నెలకొంది. చెత్తను సేకరించాల్సిన రిక్షాలు ఈ విధంగా మూలనపడి పాడైపోవటం అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శలు వస్తున్నాయి.

కొత్త రిక్షాలు కొనుగోలు చేస్తాం

చాలా కాలం క్రితమే రిక్షాలు పాడైపోయాయన్నారు. అవి ఎందుకు పనికిరాని స్థితికి చేరాయి. వచ్చే అక్టోబర్ 2 నుంచి తడి, పొడి చెత్త సేకరణను పటిష్ఠంగా అమలు చేస్తాం. అందుకోసం మూడు రిక్షాలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

ఆర్ శ్రీనివాసరావు , కార్యదర్శి



వినియోగం లేక పాడైన ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలు



తుప్పుపట్టి మట్టిలో కలిసిపోతున్న చెత్త సేకరణ రిక్షాలు

ఓపెన్ చెస్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారుల ప్రతిభ

గుడివాడ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి) : స్థానిక త్రివేణి పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన అండర్-20 ఓపెన్ చెస్ పోటీల్లో ఎన్టీఆర్ స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు వివిధ విభాగాల్లో పతకాలను సాధించారని కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్టేడియంలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆయన అభినందించారు. అండర్-16 విభాగంలో ఎ.తిరానంద్, బి.నందకిషోర్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-14 విభాగంలో బి.ప్రవల్లిక, ఎస్.కుందన ప్రియలు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-9 విభాగంలో యమ్.దేవాన్ష్ శ్రీరెడ్డి ప్రథమ, అండర్- విభాగంలో వెంకట సుజిత్ జోగి, షేక్ తౌఫిక్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. అండర్-7 విభాగంలో యమ్.పూర్వాన్ష్ నాగసాయి, ఆద్యా రాయ్‌లు ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించారు. కోచ్ మణి,కమిటీ సంయుక్త కార్యదర్శి రంగప్రసాద్ పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో రహదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని, పది ప్రాంతాల్లో రూ.4.50కోట్ల వ్యయంతో బీటీ రహదారుల అభివృద్ధికి అంచనాలు రూపొందించినట్టు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూపొందించిన అంచనాలు నివేదికలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో అంచనాలను రూపొందించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో సీసీ రహదారుల నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. చేపట్టిన పనుల్లో అలసత్వాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల పేర్కొన్నారు. పలు చోట్ల రహదారుల నిర్మాణ పనులు అలసత్వాన్ని ఆర్‌అండ్‌బీ శాఖ సీఈ విజయశ్రీ దృష్టికి తీసుకువెళ్లారు. డీఈ కామేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, మున్సిపల్ ఎంఈ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

పమిడిముక్కల, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : శాస్త్ర సాంకేతికరంగం అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని నైపుణ్యతతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. తాడంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.15.58లక్షల పీఎంశ్రీ నిధులతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతికతను వినియోగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం ద్వారా అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని సూచించారు. సెల్‌ఫోన్ సక్రమంగా ఉపయోగించుకోవాలని భవిష్యత్తుకు ఉపయోగపడేందుకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. పాఠశాలలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషిచేస్తానని పాఠశాల అభివృద్ధికి ముందుంటానన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఓజోన్ డే కార్యక్రమంలో విద్యార్థులతో కలసి పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్. టీడీపీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, ఎస్ఎంసీ చైర్మన్ వీరంకి రేవతి, వైస్ చైర్మన్ కాండ్రు శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు పులి శ్రీనివాసరావు, సీహెచ్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

● యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

గుడివాడ, సెప్టెంబరు 16(ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, యాప్‌ల భారాన్ని తగ్గించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల ఆర్థిక విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15 నుంచి 19వతేదీరకు చేపట్టిన రణభేరీ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఆంధ్ర నలంద మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఏజీకే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గన్నవరం నుంచి ప్రారంభమైన రణభేరీ కంకిపాడు, ఉయ్యూరు, పామర్రుల మీదగా గుడివాడకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్‌ల భారం ఎక్కువగా ఉన్నందున పాఠశాలలో మొబైల్ వినియోగాన్ని వినియోగించకుండా ఉండాలన్నారు. బకాయి ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసి, ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, మనోజ్‌కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షౌకత్ హుసేన్, బి.కనకారావులు , జిల్లా గౌరవాధ్యక్షుడు లెనిన్‌బాబు, సహ అధ్యక్షుడు నీలం ప్రభాకర్, కోశాధికారి మరీదు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మీ, డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.ఎల్ శ్రీనాధ్, వెంకటేశ్వరరావు,రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యూటీఎఫ్ నేత వెంకటేశ్వర్లు

సామూహిక ఎలుకల నివారణకు మందుల పంపిణీ

● ఏడీఏ సూరపనేని కవిత

గుడివాడ రూరల్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రైతులు సామూహిక ఎలుకల నివారణకు బ్రోమోడలియోన్ మందులు బుధవారం ఆర్‌ఎస్‌కే పరిధుల్లో పంపిణీ చేయనున్నామని ఏడీఏ సూరపనేని కవిత మంగళవారం కార్యాలయంలో తెలిపారు. సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం భారీ ఎత్తున చేపడుతున్నామన్నారు. వరి పొలాలు, ఖాళీగా ఉన్న భూములు, పోరంబోకు భూమలు తదితర ప్రాంతాల్లో సైతం గ్రామం మొత్తం ఎలుకల నివారించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతీ గ్రామంలో ఒకేసారి ఎలుకల నివారణ కార్యక్రమం చేయటం ద్వారా ఎలుకలు నివారించవచ్చునని తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో 171 కేజీల బ్రోమోడయోలిన్ మందు వచ్చినట్లు తెలిపారు. గుడివాడకు 70 కేజీలు, పెదపారుపూడికి 82 కేజీలు, నందివాడకు 19 కేజీలు ఎలుకల నివారణ మందు వచ్చినట్లు తెలిపారు. ప్రతీ రైతు ఎకరాకు 10 గ్రాముల విషపు ఆహారాన్ని తయారు చేసుకోవాలన్నారు. 96 శాతం వరి నూకలు, రెండు గ్రాములు బ్రోమోడయోలిన్, రెండు గ్రాముల నూనె, కొంత ఉల్లిపాయలు, చేపలు గానీ కలుపుకుని ఉండలుగా చేయాలన్నారు. ఎలుకల బొరైల్లో ఆ చిన్న చిన్న పొట్లాలను కట్టి వేయాలన్నారు. ఎలుకల నివారణ చర్యలు సరిగా చేయటానికి ఈ సమయం బాగుంటుందని తెలిపారు. ఎలుకలు వల్ల వరి పైరు పది నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రైతులు ఎలుకల నివారణపై అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. ఎలుకల మందును ఇళ్లలో ఉంచవద్దని కోరారు. గ్రామాల్లో పూర్తిగా ఎలుకల నివారణ చేసి వరిపైరును రక్షించుకోవాలని ఆమె కోరారు.



ఏడీఏ కవిత

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కూచిపూడి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పాడిపశువుల్లో సోకే గాలికుంటు వ్యాధి వల్ల పాల దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ దివాకర్ పేర్కొన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మొవ్వ ప్రాంతీయ పశువైద్యశాలలో గేదెలు, ఆవులు, దూడలకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, రవి పాల్గొన్నారు.

ఏఎన్‌ఆర్‌లో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఏర్పాటు

గుడివాడ : విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడానికి, ప్రతిభా ప్రదర్శనకు వేదికగా స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు ఏఎన్ఆర్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు ఎల్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. మంగళవారం స్థానిక ఏఎన్ఆర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటుచేసిన స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. కళాశాల పాలకవర్గ కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రామారావు, ప్రిన్సిపాల్ డి.పి.జె.ఎస్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెండింగ్ డిఏలు విడుదల చేయాలి

కూచిపూడి: ఉపాధ్యాయుల పెండింగ్ డిఏలు వెంటనే విడుదల చేయాలని ఎస్‌టీయూ ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్ డిఏలతోపాటు 12వ పీఆర్‌సీ కమిషన్ చైర్ పర్సన్ నియమించాలన్నారు. సంఘ నేతలు మాధవరావు, ఎం.శ్రీనివాసరావు, చిన్నం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ఓర్వలేకే వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోంది

గుడివాడ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన చూసి ఓర్వలేక వైసీపీ నీచపు రాజకీయాలకు పాల్పడుతుందని జనసేన జిల్లా నాయకులు సందు పవన్ ఆరోపించారు. మంగళవారం స్థానిక ఆయన వ్యక్తిగత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న కులాల మధ్య మాజీ మంత్రి పేర్ని నాని నేడు విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.జనసేన నాయకులు కిరణ్, శాంతినాయుడు, సయ్యద్ నజీర్, శేఖర్, పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు : అధికారంలోకి వచ్చిన 14నెలల కాలంలో గతంలో ఎన్నాడు జరగని విధంగా పామర్రు నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలకు నిస్వార్ధంగా సేవలందిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాపై అవినీతి ఆరోపణలు చేయడం వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు తగదని పలువురు కూటమి నేతలుఅన్నారు. కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటి వైస్ చైర్మన్ గణేష్,జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

ఎస్సీ ఏబీసీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

● కంచర్ల సుధాకర్ మాదిగ

పామర్రు,సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి):మరి కొద్దిరోజుల్లో జరగనున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఏబీసీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు కంచర్ల సుధాకర్‌మాదిగ అన్నారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ జి.రవికాంత్‌కు ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలతో కలసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 ఏడాదిలో ఎస్సీ వర్గీకరణ రద్దుతో విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత ఏడాది వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ప్రస్తుతం జరుగబోయే బ్యాక్‌లాగ్ నియామకాలను తక్షణమే ప్రభుత్వం నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌కు చెందిన మాజీ ఎంపీపీ దేవరపల్లి రామకోటేశ్వరరావు, చాట్ల పవన్, అజయ్, చాట్ల హనుమంతు, సురేంద్రబాబు పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

కూచిపూడి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పెదపూడి శ్మశాన వాటికలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని కూచిపూడి ఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు. వారి వద్ద నుంచి రెండు బైక్‌లు, రూ.12,200 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మంత్రిపాలెంలో చోరీ

కూచిపూడి : మంత్రిపాలెంలో దోనేపూడి పిచ్చేశ్వరమ్మ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు బీరువా తాళాలు పగులకొట్టి బంగారు ఆభరణాలు చోరీ చేశారు. మంత్రిపాలేనికి చెందిన పిచ్చేశ్వరమ్మ ఈ నెల 10వ తేదీన ఇంటికి తాళాలు వేసి చల్లపల్లిలో ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లి ఈ నెల 15వ తేదీ రాత్రి తిరిగి వచ్చింది. ఇంటికి వచ్చి చూడగా, బీరువాలోని నల్లపూసల గొలుసు, రెండు జతల చెవి దిద్దు లు, మూడు వెండిగ్లాసులు కనిపించకపోవటంతో మంగళవారం కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సైఎస్సై కె.ఎన్.విశ్వనాథ్ తెలిపారు.

మృతుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

పెదపారుపూడి : యలమర్రులో మండవ నారాయణరావు ఇటీవల మరణించగా, వారి గృహమునకు వెళ్లి కుటుంబసభ్యులను మంగళవారం ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పరామర్శించారు. మృతుడి కుటుంబసభ్యులను ఓదార్చాడు. టీడీపీ అధ్యక్షుడు బుచ్చిబాబు, రమేష్ చౌదరి, లెనిన్, జై రాజు, మధు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన తప్పనిసరి



సంపదకేంద్రాన్ని పరిశీలిస్తున్న రిసోర్స్ పర్సన్లు

గుడ్లవల్లేరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రతి గృహంలో తడి, పొడి వ్యర్థాలను గృహస్థులు వేర్వేరుగా ప్రభుత్వం ఇచ్చిన చెత్తడబ్బాల్లో ఉంచుకునేలా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు అవగాహన కల్పించాలని గుడ్లవల్లేరు ఎంపీడీవో ఇమ్రాన్ అన్నారు. మంగళవారం గుడ్లవల్లేరు పంచాయతీ ఆవరణలో నియోజకవర్గ స్థాయిలో ఎంపిక కాబడిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంవోటీలు సుధారాణి,ఎన్ కృష్ణవేణి, గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి నరసింహారావు,అంగలూరు కార్యదర్శి ఎలీషారావు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం


● వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

పామర్రు, సెప్టెంబరు16(ఆంధ్రజ్యోతి): పంటల సాగులో మెలకువలు నేర్పి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి స్వీకారం చుట్టిందని జిల్లా వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకురాలు నూతలపాటి పద్మావతి అన్నారు. బల్లిపర్రులో మంగళవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన నైపుణ్యలపట్ల వ్యవసాయశాఖ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సాగులో పంటకు అవసరం మేరకే యూరియాను వాడుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి వి.శివనాగరాణి మాట్లాడుతూ, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోందన్నారు. బల్లిపర్రు గ్రామ సర్పంచ్ సుధాకర్, సంజీవరావు, నారాయణరావు, వీఏఏలు స్రవంతి, శేఖర్, పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ :యూరియా ఎక్కువ వాడితే తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని , రైతులు ఆఖరి దశలో వరి పొలంలో పొటాష్, యూరియా చల్లుకోవాలని ఏవో బోలెం అనంతలక్ష్మి తెలిపారు. మంగళవారం మోటూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎకరాకు 25 కేజీల పొటాష్, కేజీలు లేదా 20 కేజీల యూరియా కలుపుకుని చల్లుకోవాలన్నారు. ఆఖరి కోటలో వరి పొట్ట వస్తున్నందున యూరియా ఎక్కువ వేయరాదని కోరారు. ప్రతి రైతూ ఆఖరి కోటాలో పొటాష్ ఉండే విధంగా చూడాలన్నారు. చిన్నచిన్న తెగుళ్లకే ఎక్కువగా రసాయనిక ఎరువులు పిచికారి చేయవద్దని కోరారు. రైతుల్లో ప్రతీ విషయంపై అవగాహన ఉండాలని తెలిపారు. సమపాళ్లలోనే పొలంలో సాగునీరు ఉంచుకోవాలని తెలిపారు. రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మోటూరులో రైతులకు సూచనలిస్తున్న ఏవో బోలెం అనంతలక్ష్మి



ముచ్చర్ల పీఏసీఎస్ అధ్యక్షుడిగా సురేష్



సురేష్‌ను అభినందిస్తున్న జనసేన నాయకులు

పెడన రూరల్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి) : ముచ్చర్ల పీఏసీఎస్ నూతన అధ్యక్షుడుగా మోటేపల్లి సురేష్ , సభ్యులుగా కాగిత సాగరజంగం, జూట్రు విశ్వేశ్వరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. సీఈవో జన్యావుల రామాంజనేయులు వారిచేత ప్రమాణం చేయించారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తానని సురేష్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను జడ్పీటీసీ అర్జా నగేష్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కూనసాని నాగబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు శీర్ల నవీన్‌కృష్ణ, పుల్లేటి దుర్గారావు, పాశం కృష్ణ, బండ్రెడ్డి సుబ్రహ్మణ్యం, పుప్పాల పాండు రంగారావు, మద్దినేని కొండ, చంటి, వెంకట్రావు, గణపతి, అంజి, రాజు, నాగబాబు, సురేష్, ఆదినారాయణ పాల్గొన్నారు.



బదిలీపై వెళుతున్న వైద్యులకు సన్మానం చేసిన సూపరింటెండెంట్, అభివృద్ధి కమిటీ డైరెక్టర్

ప్రభుత్వాసుపత్రి వైద్యులకు సన్మానం

చల్లపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తూ బదిలీ అయిన వైద్యులు డాక్టర్ ఉమామహేష్, డాక్టర్ సిహెచ్.సుమాచౌదరి, సాఫ్ట్ నర్సు వరిగంజి యల్లమ్మలను మంగళవారం సాయంత్రం ఆసుపత్రిలో ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ వరదా హరిగోపాల్ వైద్యులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. డాక్టర్ అవినాష్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ దుర్గాశైలజ తదితరులు పాల్గొన్నారు.

పెద్దల మహోన్నత వారసత్వాన్ని యువత కొనసాగించాలి

• ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

మోపిదేవి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): పెద్దల మహోన్నత వారసత్వాన్ని యువత కొనసాగించాలి అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం మోపిదేవి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కోసూరువారిపాలెంలోని మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామ సచివాలయ కార్యాలయం వద్ద కోసూరువారిపాలెంకూటమి నాయకుల ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు నిర్వహించారు. స్వర్గీయ కోసూరు గోపాల కృష్ణమూర్తి (ఖద్దరు గాంధీ) - లక్ష్మీకాంతమ్మ దంపతులు జ్ఞాపకార్థం వారి కుమారులు కోసూరు అంజియ్య, వెంకటేశ్వరరావు, రవీంద్రబాబు (రవి) లక్ష విలువైన మార్చురీ బాక్సును ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామపంచాయతీకి అప్పగించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై డ్రోన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలి వెంకట్రామ్, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జున రావు, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కోసూరు అనూష, గరికపాటి వెంకటేశ్వర రావు (బుల్లిబాబు), దిడ్ల జానకి రాంబాబు, ఎంపిటిసి సభ్యులు దిడ్ల రాణి, సనకా వెంకట రాజేష్‌బాబు, గ్రామ ప్రముఖులు కోసూరు నాగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధి

కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే

గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. మంగళవారం ఉదయం మండలంలోని నాగాయితిప్పలో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనం, కోసూరువారిపాలెంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రం, రూ.38.50 లక్షలతో నిర్మించి మూడు సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే స్థానిక కూటమి నేతలతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు గరికపాటి వెంకటేశ్వరరావు, కోసూరు అనూష, దిడ్ల రాణి, వెంకట రాజేష్ పాల్గొన్నారు.



మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్ తదిరతులు

• మోపిదేవి మండలంలోని కోసూరువారిపాలెం గ్రామ పంచాయతీలో ఎస్టీ (యానాదు)లు నిర్మించిన పది గృహాలు అసంపూర్తిగా వదిలేశారని న్యాయం చేయాలంటూ మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు బాధితులు మొరపెట్టుకున్నారు. విచారణ నిర్వహించి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.



కొనకళ్ల నారాయణరావుకు వినతిపత్రం అందజేస్తున్న త్రినాథ్

మచిలీపట్నం నుంచి బెంగుళూరుకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

గూడూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నుంచి బెంగుళూరుకు గతంలో ఉండే ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని మంగళవారం అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాథ్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుల్లయ్యలకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కొనకళ్ల నారాయణరావు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాసగాని శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ క్వాలిటీ కాంక్లేవ్‌లో పాల్గొన్న సర్పంచ్

నాగాయలంక: క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జలశక్తి మంత్రిత్వ శాఖ సహకారాలతో ఈ నెల 15న న్యూఢిల్లీలో జరిగిన సర్పంచ్ సంవాద్ నేషనల్ క్వాలిటీ కంక్లేవ్‌కి మండలంలోని పెదకమ్మ వారిపాలెం సర్పంచ్ అర్జునరావు పాల్గొన్నారు. హాజరైన సర్పంచ్‌లకు సర్టిఫికెట్లను అందజేశారు.

సీనియర్ సిటిజన్లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

• యోగ శిక్షణా శిబిరంలో సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): సీనియర్ సిటిజన్లు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య అన్నారు. మంగళ వారం ఉదయపు నడక మిత్రమండలి ప్రాంగణంలో న్యాయ సేవా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ, వయో వృద్ధుల సంరక్షణ మనోవర్తి చట్టం అమలులోకి వచ్చిందని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన పిల్లలపై చట్ట ప్రకారం సరైన పరిహారం పొందవచ్చన్నారు. ఏవిధమైన కోర్టు ఫీజు లేకుండా ఆర్డీవో కార్యాలయంలో బాధితులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ 50 ఏళ్ల దాటిన వారు వీలునామా రాసి రిజిస్ట్రేషన్ చేయించినట్లయితే భవిష్యత్తులో కుటుంబ సభ్యుల మధ్య ఏ విధమైన లిటిగేషన్ రాదన్నారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు ఘంటసాల గురునాథబాబు, చింతయ్య, ఆర్‌డి ప్రసాద్, మహేష్, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

అధికారులు సమన్వయంతో పనిచేయండి

• ఎంపీపీ రావి దుర్గావాణి

మోపిదేవి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో పని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీపీ రావి దుర్గావాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. సపమావేశంలో భాగంగా ఆయా శాఖల వారీగా చేపట్టిన అంశాలను సమీక్షించారు. మండలంలో విద్యా ప్రమాణాలు ఆశించిన స్థాయిలో పెరిగేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎంఈవో ఏవి.రమణ తెలిపారు. వారం రోజుల్లో మరి కొంత యూరియా దిగుమతి అవుతున్నట్లు ఏవో కె.హెబ్సిబా రాణి సమావేశంలో తెలియజేశారు. రైతులు ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా అవసరమైనంత మేరే అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ సరఫరాకు సంబంధించి ప్రభుత్వం ఏ కుటుంబంలోనైనా 60 సంవత్సరాలు పైబడిన వారు ఉంటే బియ్యం, ఇతర సరుకులు అందించేలా ప్రభుత్వం నిర్ణయించటం జరిగిందని, పెదప్రోలు గ్రామంలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నట్లు సర్పంచ్ పొలిమేట్ల ఏసుబాబు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ జనసీకుమారి, జడ్పీటీసీ సభ్యులు మల్లిఖార్జునరావు, ఎంపీడీవో స్వర్ణభారతి ఉన్నారు.



రేషన్ పంపిణీపై అధికారులకు తెలియజేస్తున్న యేసుబాబు

తడి, పొడి చెత్తలపై అవగాహన కల్పించాలి

• డీపీవో జె.అరుణకుమారి

చల్లపల్లి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేలా సీఆర్పీలు గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని డీపీవో జె.అరుణకుమారి సూచించారు. చల్లపల్లి సంపద తయారీకేంద్రం ఆవరణలో డ్వాక్రా గ్రూపుల నుంచి ఎంపికైన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్‌లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డీపీవో మాట్లాడుతూ, గ్రామాల్లో చెత్తసేకరణ ప్రణాళికాయుతంగా జరగాల్సి ఉందన్నారు. ఈ విధానంపై రిసోర్స్ పర్సన్‌లకు అవగాహన కల్పించారు. చల్లపల్లి, ఘంటసాల, మచిలీపట్నం, గూడూరు, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు చెందిన 65 మంది సీఆర్పీలు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఎల్‌పీవో ఎండి.రజావుల్లా, ఇన్‌చార్జి ఎండీపీవో అతావుల్లా, డిప్యూటీ ఎండీపీవో సిహెచ్.ఉమామహేశ్వరరావులు పాల్గొని ప్రసంగించగా, చల్లపల్లి ఈవో పివి.మాధవేంద్రరావు, పెదకరగ్రహారం ఈవో కె.నరసింహారావులు శిక్షణ ఇచ్చారు.



చల్లపల్లిలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీపీవో జె.అరుణకుమారి

పీఆర్సీని నియమించాలి

• యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): టీచర్లు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీని నియ మించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆర్థిక, విద్యారంగ సమస్యలపై నిర్వహించిన యూటీఎఫ్ రణభేరి మంగళవారం సాయంత్రం మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. 19వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమం వైపు నడిపిస్తున్నామన్నారు. సెప్టెంబరు 25న విజయవాడలో వేలాది టీచర్లతో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండి షాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి. కనకారావు, రాష్ట్ర నాయకులు కెఏ ఉమామహేశ్వరరావు, ఎస్‌పి మనోహరకుమార్, జిల్లా గౌరవాధ్యక్షుడు లెనిన్, నాయకులు నీలం ప్రభాకర్, కె. ఝాన్సీ, మరీదు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద యుటిఎఫ్ రణభేరి కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు 22 నుంచి

కోడూరు, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అద్దంకి నాంచారమ్మ దేవస్థానంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో యూ.జయశ్రీ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు అద్దంకి నాంచారమ్మ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పర్రచివర మాజీ సర్పంచ్ మృతి

నాగాయలంక : మండలంలోని పర్రచివర గ్రామ మాజీ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర నేత భోగాది వెంకటేశ్వరరావు (98) సోమవారం రాత్రి స్వగ్రామం భోగాదివారిదిబ్బలో మృతి చెందారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి నీటి సంఘం అధ్యక్షులుగా, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా, బీజేపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా పని చేసి పర్రచివర గ్రామాభివృద్ధికి ఎనలేని సేవలు చేశారు. ఆయన అంతిమ యాత్ర బుధవారం జరుగనుంది. భోగాది వెంకటేశ్వరరావు మృతి వార్త తెలియగానే ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆయన తనయుడు మండలి వెంకట్రామ్ ఆ గ్రామం వచ్చి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కాల్వలో యువకుడి మృతదేహం గుర్తింపు

కోడూరు : రెండు రోజుల క్రితం బహిర్భూమికి అని ఇంటి వద్ద చెప్పి వెళ్లి అదృశ్యమైన వ్యక్తి నేడు కృష్ణానదిలో శవమై తేలాడు. కోడూరు ఎస్ఐ చాణిక్య తెలిపిన వివరాల మేరకు.. లింగారెడ్డిపాలేనికి చెందిన కంతేటి నాగ వెంకట శ్రీనివాస రావు (28) ఆదివారం ఇంటి దగ్గర నుంచి వెళ్లి తిరిగి రాలేదని మృతుని తండ్రి ఫిర్యాదు చేశారు. ఉల్లిపాలెం కృష్ణానది వద్ద చెప్పులు బైక్ ఉండటంతో కృష్ణానదిలో గాలింపు చర్యలు చేపట్టగా, మంగళవారం శ్రీనివాస్ మృతదేహం లభ్యమైందని తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

12 మంది సచివాలయ కార్యదర్శులు టీచర్ల పోస్టులకు ఎంపిక

మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న 12 మంది సచివాలయ కార్యదర్శులు తమ ప్రతిభను చాటి టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. ఒక పక్క ఉద్యోగం చేస్తూ మరొక పక్క డీఎస్సీకి ప్రిపేర్ అయిన సందర్భంగా కమిషనర్ బాపిరాజు వీరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు

కోడూరు : ఏపీ ప్రభుత్వం పీపీపీ విధానంతో మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులు డాక్టర్లు కావాలనే ఆశలు కలలుగానే మిగిలిపోతున్నాయని అవనిగడ్డ నియోజకవర్గ బీఎస్సీ కన్వీనర్ మద్దాల బాలయ్య అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సౌజన్య కిరణ్మయికి ఆ పార్టీ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు.

వరదలపై ప్రజలు ఆందోళన చెందొద్దు

అవనిగడ్డ రూరల్ : కృష్ణానదిలో ప్రవహిస్తున్న వరద నీటి కారణంగా నదీ తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఇరిగేషన్ ఈఈ రావెళ్ల రవికిరణ్ మంగళవారం తెలిపారు. నాలుగు రోజులపాటు వరద నీటి ప్రవాహం కొనసాగినప్పటికీ ప్రజలు ఆందోళన చెందొద్దన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో..

మచిలీపట్నం క్రైమ్ సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో అనే వినూత్న కార్యక్రమంతో కృష్ణాజిల్లా పోలీసులు విద్యార్థుల ముందుకు వచ్చారు. స్థానిక ఎస్.ఎస్.ఆర్ డిగ్రీ కాలేజీలో ఈగల్ టీం డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియచేశారు. మాదక ద్రవ్యాల గురించి సమాచారం తెలిసినా ఎవరైనా సేవిస్తున్నారని తెలిసినా ఈగల్ టోల్ ఫ్రీ నంబరు 1972కు తెలియపరచాల్సింది గా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో బందరు టౌన్ సీఐ కె. ఏసుబాబు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ జి. రమేష్ బాబు, ఆకర్ష ఫౌండేషన్ ఎన్.వై.కె శేత, ఈగల్ టీం, శక్తి టీంలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పోలీసులు



ఎంపీడీవోకు రాజీనామా లేఖ అందజేస్తున్న ఎంపీటీసీ రాజేష్

నాగాయితిప్ప ఎంపీటీసీ రాజీనామా

మోపిదేవి, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి మండలంలోని నాగాయితిప్ప, కోసూరువారిపాలెం గ్రామాల ఎంపీటీసీ సభ్యుడు సనకా వెంకట రాజేష్ రాజీనామా చేస్తూ లేఖను ఎంపీడీవో జె.స్వర్ణభారతికి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రొటోకాల్ పాటించకుండా తనను పదే పదే అవమానపరుస్తున్నారంటూ రాజీనామా లేఖను అందించారు.



ఎమ్మెల్యేను కలసిన కృష్ణార్జునరావు

మర్యాదపూర్వక కలయిక

పెడన, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : బీసీ సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన గూడవల్లి కృష్ణార్జునరావు మంగళవారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీల సంక్షేమం కోసం తమ సంఘం చేస్తున్న కృషికి తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. బీసీల ఐక్యత, సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని కృష్ణార్జునరావుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కాలెపు సూరిబాబు, వీరంకి శ్రీనివాసరావు, పామర్తి వెంకటేశ్వర రావు, వేముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌పాల్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

మచిలీపట్నం టౌన్ : బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్‌పాల్‌కు ఎస్‌యూజె ఆధ్వర్యంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని మంగళవారం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యూజే నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా కోడెల శివప్రసాద్ వర్ధంతి

అవనిగడ్డ, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డలో దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొని కోడెల శివప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నేతలు దుర్గా ప్రసాద్, దొప్పలపూడి జగదీష్, షేక్ బాబావలి, మెగావత్ గోపి, మేడికొండ విజయ్, రామ్మోహనరావు, పాల్గొన్నారు.

హిందూ చైతన్య వేదిక జిల్లా సహ సంయోజక్‌గా లింగం

పెడన : హిందూ చైతన్య వేదిక జిల్లా సహ సంయోజక్‌గా లింగం లక్ష్మీ నరసింహారావు నియమితులయ్యారు. శ్రీనివాసరావుకు వేదిక జిల్లా అధ్యక్షుడు నాదెళ్ల కోటేశ్వరరావు మంగళవారం బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో తోట రంగనాథరావు, బండారు రంగనాథ్ పాల్గొన్నారు.

పాడి రైతులకు బోనస్ పంపిణీ

పెడన : పెడన మండలం కట్లపల్లి పాల సంఘంలో మంగళవారం బోనస్ పంపిణీ జరిగింది. 47 మంది పాడి రైతులకు కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ అర్జా వెంకట నగేష్ రూ. 81,102 అందజేశారు. ఏడాది కాలంగా సంఘానికి అత్యధికంగా పాలు పోసిన ముక్కు వెంకయ్యకు ప్రథమ బహుమతి కింద మిక్సీ, నగదు బహుమతి అందజేశారు. ముక్కు హనుమంతరావుకు తృతీయ బహుమతి అందించారు. గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ దామోదరకృష్ణ గోపీనాథ్, సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ పెయ్యేటి బసవరాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భూములపై కోర్టును ఆశ్రయించిన వీహెచ్‌పీ నాయకులు

మచిలీపట్నంటౌన్ : మచిలీపట్నం గొడుగుపేటలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంకు చెందిన గొల్లపూడి భూములపై విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. పరిషత్ ప్రతినిధులు వర్రె రాజశేఖర్, బూరగడ్డ సుజయ్, శరత్ తదితరులు కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే ఉత్తర్వులు మంజూరు చేసింది. దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం

మచిలీపట్నం టౌన్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళిక మేరకు మహిళల ఆరోగ్యంపై జిల్లాలో బుధవారం నుంచి అక్టోబరు 2 వరకు 15 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఏ. వెంకట్రావు తెలిపారు. మచిలీపట్నం చిలకలపూడి మునిసిపల్ హైస్కూల్‌లో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె బాలాజీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, గ్రామీణ వైద్య కేంద్రాల్లో మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ 15 రోజుల పాటు రక్తపరీక్షలు, ఎక్స్‌రే, అల్ట్రాస్కానింగ్, ఇసిజి, 2డి ఏకో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకురాలు డా. మల్లిక, తదితరులు పాల్గొన్నారు.